www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక

మంగళవారం 18 ఫిబ్రవరి 2025

సంపుటి :06 సంచిక : 261 , పేజీలు : 12 వెల:రూ.5/-

TELANGANA, ANDHRA PRADESH




## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 17:** గజ్వేల్ శాసనసభ్యులు ,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు జన్మదిన శుభాకాంక్షలను తెలిపిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆయన స్వయంగా కేసీఆర్ ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు, అలాగే కెసిఆర్ ఆరోగ్యంగా, సుఖశాంతులతో దీర్ఘాయుష్షుతో ఉండాలని దేవున్ని కోరుకుంటునట్లుగా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

మిగతా2లో..

# ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలి

- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ తో పాటు సీఎస్ శాంతి కుమారి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు
- సోమవారం కామ్ అండ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో అధికారులతో సమీక్ష

కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ను పూర్తి చేయాలి: సీఎం రేవంత్ రెడ్డి

ఎంఎల్ సి ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలలో రేషన్ కార్డుల పంపిణీ

అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం మోపాలని సీఎం ఆదేశం





(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 17:** రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులను అప్రమత్తం చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని, వాటికి అనుగుణంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా, పంటలు ఎండిపోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, పంటలకు సాగు నీటి విడుదలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్? రెడ్డి సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో ఉన్న

మిగతా2లో..



## రాహుల్ గాంధీ ఓ విజనరీతో ముందుకు సాగుతుండు - మంత్రి సీతక్క

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 17:** కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ, సమాజంలో ప్రేమ, స్వేచ్ఛ, సమానత్వం కోసం పాటుపడుతూ రాహుల్ గాంధీ ఒక విజనరీతో ముందుకు సాగుతున్నారని రాష్ట్ర మంత్రి సీతక్క

మిగతా2లో..

# కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో

- ఐఏఎస్ లను తప్పు చేయాలని ముఖ్యమంత్రే అంటారా?
- రాష్ట్ర కేబినెట్ మంత్రుల్లో, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చింది
- కొందరు మంత్రులు ప్రతి పనికి 15 శాతం కమిషన్ దండుకుంటున్నారు
- కుల గణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కోంటోంది
- బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపతామంటే ఆమోదించడానికి మేమేమైనా ఎడ్డోళ్లమా?
- ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించకుంటే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు
- ముస్లింలను తొలగించి బీసీ జాబితా పంపితే కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మాదే





## కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్....

- మేధావులారా.... బాకీల సర్కార్ ను బండకేసి బాదండి...
- 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతోంది
- ఇకపై ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేది బీజేపీనే
- ఓట్లు అడిగే బీజేపీకే ఉంది
- ఉద్యోగులు, నిరుద్యోగుల పక్షాన నిరంతరం కొట్లాడి జైలుకు వెళ్లింది బీజేపీ కార్యకర్తలే
- ఏనాడైనా టీచర్లు, నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ కొట్లాడిందా?
- బీఆర్ఎస్ పనైపోయింది.... అందుకే అభ్యర్థిని కూడా నిలబెట్టలేకపోయింది
- కాంగ్రెస్ తో కుమ్మక్కై బీజేపీని ఓడించాలని బీఆర్ఎస్ చూస్తోంది
- క్రైస్తవుల్లో చాలా మంది ఎస్సీ సర్టిఫికెట్లు తీసుకుంటూ ఎస్సీలను మోసం చేస్తున్నారు
- ఇంత జరుగుతుంటే సంఘాలు ఎందుకు స్పందించడం లేదు?
- ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే కుల సంఘాల పనా?
- మేధావులారా.... కాంగ్రెస్ ను ఓడించండి... బీజేపిని గెలిపించండి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....

కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 17:

మిగతా2లో..

## మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు



**హైదరాబాద్, ఫిబ్రవరి17 ( వెలుతురు ):** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70 ఏళ్లు పూర్తి చేసుకొని నేడు 71

మిగతా2లో..

# కుల గణన వివరాలను నమోదు చేసుకోవాలి

- రాష్ట్ర ప్రభుత్వం మరో మారు కుల గణన కు అవకాశం
- ఈనెల 28 వరకు కుల గణన సర్వే
- రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 17:** కులగణన వివరాల నమోదుకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చింది. కుల సర్వే లో పాల్గొనని వారు సమాచారం ఇవ్వని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలి. మా నాయకుడు రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరెంతో వారికంత న్యాయం జరగాలి. కామారెడ్డి డిక్లరేషన్ అమలు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. 42 శాతం రిజర్వేషన్లకు రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాల్లో చట్ట బద్దత చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు,కులగణనలో పాల్గొనని వారు ఈనెల 28 వరకు నమోదు చేసుకోవచ్చు.దీని కోసం టోల్ ఫ్రీ నం. 040-211

మిగతా2లో..

## కుల సంఘాలకు హైకోర్టు షాక్

- ఆయా భూముల్లో నిర్మాణాలకు బ్రేక్
- మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన ధర్మాసనం



**హైదరాబాద్,ఫిబ్రవరి17( వెలుతురు ):** కెసిఆర్ హయాంలో వివిధ కులసంఘాలకు కేటాయించిన భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హైకోర్టు మధ్యంతర

మిగతా2లో..

## నీ వారసత్వానికి అర్హులుగా ఉంటానికి ప్రతిక్షణం కృషి చేస్తా

- మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి17( వెలుతురు ):** మీ వారసత్వానికి అర్హులుగా ఉంటానికి ప్రతీ క్షణం కృషిచేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ట్వీటర్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత

మిగతా2లో..

# ప్రజలే ఫస్ట్ ...ప్రభుత్వం విధానం

- ప్రతి ప్రభుత్వ పథకం, కార్యక్రమంపై ప్రజల్లో సంతృప్తి
- పాలసీలో తప్పలు ఉంటే సరిదిద్దండి....
- అమలులో అలసత్వం ఉంటే బాధ్యులపై చర్యలు
- అన్ని వ్యవస్థలు సమగ్రంగా పనిచేయాలి
- పథకాల అమలుపై జిల్లాల వారీగా కూడా రేటింగ్
- ప్రజలు, లబ్దిదారుల నుంచి నిరంతరం అభిప్రాయ సేకరణ
- వారానికి నాలుగు శాఖలపై సమీక్ష
- అధికారులకు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,ఫిబ్రవరి17( వెలుతురు ):** ప్రజలే ఫస్ట్ అనే విధానంతో ప్రభుత్వం పనిచేస్తుందని....దీనికి అనుగుణంగా అన్ని శాఖల్లో, అన్ని స్థాయిలో అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమం అమల్లో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవ్వాలని సిఎం అన్నారు. ఏదైనా పాలసీలోనో, అమలులోనో లోపాలు, తప్పులు ఉంటే సరిదిద్దాలని...అయితే వాటి అమలులో అలసత్వం, నిర్లక్ష్యం, అవినీతి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులకు సూచించారు. ఆయా శాఖల్లో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పనితీరు బాగుంటేనే అన్ని కార్యక్రమాల్లో ప్రజల నుంచి సానుకూల స్పందన

మిగతా2లో..

(మొదటి పేజీ తరువాయి..)

## రాహుల్ గాంధీ ఓ విజనరీతో ముందుకు సాగుతుండు

తెలిపారు, ఇక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేమో జవాబుదారీ పరిపాలన అందించకుండా, ప్రజల దృష్టి మరల్చడానికి విద్వేషపూరితమైన, మతపరమైన రాజకీయాలు చేస్తూ సమాజాన్ని తప్పు దారిపట్టిస్తోందని మంత్రి సీతక్క విమర్శించారు, ఒకవైపు ప్రపంచం అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంటూ పోటీ పడుతు ప్రపంచంలో ముందుకు సాగుతుంటే మన దేశంలో మాత్రం నీది ఏ కులం, ఏ మతం అంటూ అభివృద్ధిలో చిట్టచివరి నుండి మొదటి వరుసలో పోటీపడుతోందనీ మంత్రి సీతక్క ఆరోపించారు, రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమాన న్యాయం జరుగుతుందని చెప్పారు, అలాగే రాష్ట్రంలో కుల గణన సర్వే కూ ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చిందని ఇది వినియోగించుకోవాలని మంత్రి సీతక్క సూచించారు , అలాగే రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న పథకాలు అన్ని సక్రమంగా అమలయ్యేలా ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు, అలాగే రాష్ట్రంలో ప్రతి పేదకు ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి సీతక్క తెలిపారు, రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు రిజర్వేషన్లను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అయితే కేంద్ర ప్రభుత్వం ఆమోదించే విధంగా అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేయాలని మంత్రి సీతక్క సూచించారు.

## మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

వసంతంలోకి అడుగుట్టారు.. కేసీఆర్ పుట్టినరోజు సదర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా.. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. బీఆర్ఎస్ నేతలు, శ్రేణులు కూడా పెద్ద ఎత్తున కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహిస్తున్నారు. అయితే.. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.. ఎక్స్‌లో బర్త్‌డే విషెస్ చెబుతూ పోస్ట్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి.. సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆకాంక్షించారు.. రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతూ ప్రజాసేవలో నిమగ్నం కావాలని రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

## కుల గణన వివరాలను నమోదు చేసుకోవాలి

11111ను ఏర్పాటు చేయడం జరిగింది. తాము కుల సర్వేలో పాల్గొనలేదని ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి ఎన్యుమరేటర్లు వెళ్లి వివరాలు నమోదు చేయనున్నారు. ఎంపీడీవో కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఆన్లైన్ లో నమోదు చేసుకునే వారు https://seeepsurvey.cgg.gov .in ద్వారా తమ సమాచారాన్ని ఇవ్వవచ్చు.కులగణన సర్వేలో 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదు. వారు తప్పనిసరిగా ఈ సర్వే లో పాల్గొని తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు,అందుతున్న పథకాలు అర్హులుగా ఉండాలి. ఎక్కడెక్కడ కుల సర్వే లో పాల్గొనలేదో అక్కడ కుల సంఘాల నేతలు , మేధావులు ప్రొఫెసర్లు వారికి అవగాహన కల్పించాలి. వారిని భాగస్వామ్యం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు,

## కుల సంఘాలకు హైకోర్టు షాక్

ఉత్తర్వులు జారీచేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో కమ్మ, వెలమ, విశ్వబలిజ కాపు సంఘాలకు కేటాయించిన భూముల్లో ఇకపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవేళ ఇప్పటికే నిర్మాణాలు చేపట్టి ఉన్నట్లయితే అవి తుది తీర్పునకు లోబడి ఉంటాయని గతంలోనే ఉత్తర్వులున్నాయనీ.. వీటితోపాటు ఇకపై ఎలాంటి నిర్మాణాలు, చేపట్టరాదని వెలమ, కమ్మ, విశ్వబలిజ కాపు సంఘాలకు ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో కమ్మ, వెలమ సంఘాల కమ్యూనిటీ భవనాలకు ఐదెకరాలు, విశ్వ బలిజ కాపు సంఘం కమ్యూనిటీ భవనానికి ఆరెకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం వేర్వేరు జీవోలు జారీ చేసింది. ఈ జీవోలపై రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, న్యాయవాది సుంకర నరేష్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. దీనిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ రేణుక యారాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రభుత్వం కుల సంఘాలకు నామమాత్రపు ధరకే భూమిని కేటాయించిందన్నారు. ఇందులో నిర్మాణాలు జరగకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని, ఆ జీవోలను కొట్టివేయాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రభుత్వ వివరణ కోరుతూ విచారణను మార్చి 7కు వాయిదా వేసింది.


## నీ వారసత్వానికి అర్హులుగా ఉంటానికి ప్రతిక్షణం కృషి చేస్తా

కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'ప్రతి తండ్రీ తమ పిల్లల హీరో అని అంటారు. నా తండ్రి నా ఒక్కడికే కాదు.. తెలంగాణ హీరో కావడం నా అదృష్టం. కల కనడం.. దాని కోసం హద్దులేని నిబద్ధతతో బయలుదేరారు. విమర్శకులను ఎదుర్కోవడం, అది ఎలా నెరవేరుతుందో వారికి గర్వంగా చూపించారు. తెలంగాణ అనే కలను ప్రేమించారు. వ్యక్తిగత జీవితం గురించి ఆలోచించకుండా తెలంగాణ సాధించారు. మీరు గర్వంగా మీ కొడుకని పిలుచుకునే వ్యక్తి కావడమే నా లక్ష్యమని కేటీఆర్ తెలిపారు.

## బిజెపితో తెలంగాణకు ఒరిగిందేమీ లేదు

- పట్టభద్రులు కాంగ్రెస్‌కే ఓటాయాలి: మంత్రి జూపల్లి

నిజామాబాద్,ఫిబ్రవరి17( వెలుతురు ):



బీజేపీ వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆలస్యమైందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బిజెపి వల్ల తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా ఒక్క సమస్య కూడా తీరడం లేదన్నారు.బీఆర్ఎస్, బీజేపీలు నిరుద్యోగులను మోసం చేసే పార్టీలని.. పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. సోమవారం మంత్రి జూపల్లి నిజామాబాద్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటమి భయంతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ పోటీ చేయడం లేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం కుదరిందని.. ఇందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని నిలబెట్టలేదని ఆరోపించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బీసీ కుల గణనను విమర్శించే నైతిక హక్కు బీజేపీ, బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. తెలంగాణకు బీజేపీ వల్ల ఒరిగింది ఏమీ లేదని.. ఆ పార్టీ కేవలం మతాన్ని రెచ్చ గొట్టి రాజకీయ పబ్బం గడుపుతుందని విమర్శించారు. దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం గురించిన మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదన్నారు.

# ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలి

నీటి నిల్వలు, నీటి వినియోగం వివరాలను ముఖ్యమంత్రి అడిగితెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగు నీటికి తాగునీటికి ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్రమంతటా అన్ని ప్రాంతాల్లో సాగు తాగు నీరు. విద్యుత్తు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగు నీరు, సాగునీటిని అందించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎం ఆదేశించారు. వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని జిల్లాల వారిగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని చెప్పారు. నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదల పై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్ల తో వెంటనే సమీక్ష లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్ల స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు.శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణజలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు టెలిమెట్రీ విధానమే పరిష్కారమని సీఎం స్పష్టం చేశారు.

టెలీమెట్రీ విధానం అమలుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకు వచ్చారు. టెలీ మెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే టెలీమెట్రీ అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని సీఎం ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. నీటి వాటాల పంపిణీ, నీటి వాటాల వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

### కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ను పూర్తి చేయాలి: సీఎం రేవంత్ రెడ్డి

కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసిన సీఎం.ఇప్పటికే దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా అవగాహన కల్పించాలని సూచించిన సీఎం. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించిన ముఖ్యమంత్రి.కొత్త కార్డులకు సంబంధించి పలు డిజైన్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు,రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లలో వెంటనే తనిఖీలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులకు చెప్పారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి ఒక్క తప్పు చేయాలని అంటే... ఐఏఎస్ లు మూడు తప్పులు చేస్తున్నారని వ్యాఖ్యానించడం సిగ్గు చేటన్నారు. సీఎంగా ఉంటూ అవినీతిని, తప్పులను నిరోధించాల్సింది పోయి తప్పులు చేయాలని చెప్పడమేంటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రే అవినీతి, తప్పులు జరుగుతున్నాయని ఒప్పుకున్నట్లయిందన్నారు. రాష్ట్రంలో మంత్రుల మధ్య, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చిందన్నారు. కొందరు మంత్రులు సొంత దుకాణాలు ఓపెన్ చేసి ప్రతి పనికి 15 శాతం చొప్పున కమీషన్లు దండుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రతి నిరుద్యోగికి రూ.56 వేల నిరుద్యోగ భృతి, ప్రతి మహిళకు స్కూటీ, తులం బంగారం, ప్రతి ఉద్యోగికి పీఆర్సీ, 4 డీఏలు, రైతులకు రైతు భరోసా, బోనస్, రుణమాఫీ బాకీ పడిందని అన్నారు. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్ అని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బాకీల కాంగ్రెస్ సర్కార్ ను బండకేసి బాదాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం రోజున మధ్యాహ్నం కరీంనగర్ లోని కొండా సత్య లక్ష్మీ గార్డెన్ లో ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాల్లోని బీజేపీ మండలాధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు ఎంపీలు రఘునందన్ రావు, జి.నగేశ్, ఎమ్మెల్యేలు కాటేపల్లి వెంకటరమణారెడ్డి, పాయల శంకర్, పాల్వాయి హరీష్ బాబు మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, చింతల రామచంద్రారెడ్డి, బొడిగె శోభ, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు....

బీజేపీ కొత్త మండలాధ్యక్షులుగా నియమితులైన తరువాత తొలిసారిగా ఎదురవుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ దమ్ము చూపించండి. పీపుల్స్ పల్స్ సహా అనేక సర్వే సంస్థలు ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని స్పష్టం చేస్తున్నాయి. కాంగ్రెస్ కు అభ్యర్థులు దొరకక బయటనుండి అద్దెకు అభ్యర్థులను తెచ్చుకున్నాయి. బీఆర్ఎస్ అసలు పోటీలోనే లేదు. ఈసారి 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవడం తథ్యం. ఎన్నికల ఫలితాల తరువాత నుండి మళ్లీ అధికారంలోకి వచ్చేదాకా రాష్ట్రంలో బీజేపీయే ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించబోతోంది.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క బీజేపీకే ఉంది. నిరుద్యోగులు, టీచర్లు, ఉద్యోగుల పక్షాన నిరంతరం కొట్లాడి జైలుకు పోయింది మేమే. 317 జీవోపై దీక్ష చేస్తే నా ఆఫీస్ గేటును గ్యాస్ కట్టర్లతో కట్ చేయించి టియర్ గ్యాస్ వదిలి అద్దాలు పగలకొట్టి లాఠీఛార్జ్ చేయించారు. అద్దాలు కాలికి గుచ్చుకుని రక్తమోడుతున్నా కనికరం లేకుండా బరబరా గుంజుకుపోయి జైలుకు పంపారు. ఉద్యోగుల పీఆర్సీ, టీఏ, డీఏల కోసం, ప్రతినెలా జీతాలివ్వాలని కొట్లాడి ఫాంహౌజ్ లో పడుకున్న కేసీఆర్ ను ఇందిరా పార్క్ కు గుంజుకొచ్చిన చరిత్ర బీజేపీదే. గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన కొట్లాడింది బీజేపీయే. కాంగ్రెస్ ఎన్నడైనా కొట్లాడిందా? ఆ పార్టీ నాయకులు టీచర్లు, నిరుద్యోగుల కోసం ఎన్నడైనా జైలుకు వెళ్లారా? ఆనాడు తపస్ మినహా ఏ ఉపాధ్యాయ సంఘమైనా టీచర్లకు అండగా నిలిచాయా? ఉద్యోగులు, నిరుద్యోగులు, ప్రజల పక్షాన పోరాడినందుకు ఇయాళ బీజేపీలో ఒక్కో కార్యకర్తపై 10కిపైగా కేసులు నమోదయ్యాయని, రౌడీషీట్లు మేధావులారా...ఆలోచించండి.

కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్. ప్రతి నిరుద్యోగికి రూ.56 వేల భృతి బాకీ పడ్డరు. ప్రతి టీచర్, ఉద్యోగికి 4 డీఏలు, పీఆర్సీ బాకీ పడ్డరు. ప్రతి మహిళకు తులం బంగారం, స్కూటీ బాకీ పడ్డరు. రైతులకు రుణమాఫీ, బోనస్, రైతు భరోసా పైసలు బాకీ పడ్డరు. ప్రతి ఉద్యోగికి సరెండర్ లీవ్ ఎన్ క్యాష్ మెంట్ పైసలు బాకీ...ఎటు చూసినా బాకీ...బాకీ...బాకీ... ఇది బాకీల ప్రభుత్వం... ఈ బాకీల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బండకేసి బాదండి...

మోదీ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదు. 10 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని మాట ఇచ్చి ఏ చిన్న పొరపాటు లేకుండా నయాపైసా అవినీతి లేకుండా ఇప్పటికే 9 లక్షల 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసి అపాయిట్ మెంట్ లెటర్లు ఇచ్చిన ఘనత బీజేపీదే. ఉద్యోగులందరికీ 12 లక్షల 75 వేల రూపాయల వరకు పన్ను మినహాయింపు ఇచ్చిన ఘనత మోదీ సర్కార్ దే.

ఇయాళ పేపర్ల చూసిన. "సివిల్ సర్వెంట్ల పనితీరు బాగోలేదు. ఒక్క తప్పు చేయాలని చెబితే... 3 తప్పులు చేస్తున్నారు. ఏసీ రూంలను వదిలి బయటకు రావడం లేదు"అని సీఎం మాట్లాడుతున్నడు.... ముఖ్యమంత్రి పదవిలో ఉంటూ మీరే ఒక్క తప్పు చేయాలని అంటే... వాళ్లు 3 తప్పులు చేయకుండా ఎట్లా ఉంటారు? ముఖ్యమంత్రే తప్పులు చేస్తున్నట్లు ఒప్పుకున్నడు. అసలు తప్పే జరగకుండా చూడాల్సిన మీరే తప్పు చేయాలని అంటే ఏ సందేశం పంపుతున్నట్లు? సీఎం వ్యాఖ్యలు చూస్తుంటే... ఈ ప్రభుత్వం ఎప్పుడుంటుందో, ఎప్పుడు ఊడుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చింది. కొందరు మంత్రులైతే ప్రతి పనికి 15 శాతం కమీషన్ వసూలు చేస్తున్నారు.

కులగణన పేరుతో కాంగ్రెస్ పార్టీ కొరివితో తలగొక్కోంటోంది. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపితే కేంద్రం ఎట్లా ఆమోదిస్తుంది? మేమేమైనా ఎడ్డోళ్లమా? ముస్లింలను బీసీల్లో ఎట్లా కలుపుతారు? మేం మొలదారం కట్టుకుంటాం. మాకు గోత్రం ఉంటది. వాళ్లతో మాకు పోలికేంది? ముస్లింలను బీసీ జాబితా నుండి తీసివేస్తే ఆ బిల్లును ఆమోదింపజేసే బాధ్యత మేం తీసుకుంటాం. లేకుంటే ఆమోదించే ప్రసక్తే లేదు.

ముస్లింలను బీసీల్లో కలిపి అన్యాయం చేస్తున్నారు. కొందరు క్రైస్తవులు ఎస్సీ సర్టిఫికేట్లు తీసుకుంటూ ఎస్సీలకు నష్టం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా బీసీ, ఎస్సీ సంఘాలేం చేస్తున్నాయి? ఎందుకు స్పందించడం లేదు? ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే మీ పనా? ఒక వర్గానికి కొమ్ముకాయాలని హిందూ సమాజానికి తీరని నష్టం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో మేధావులంతా గుణపాఠం చెప్పాలని కోరుతున్నా..

# ప్రజలే ఫస్ట్ ...ప్రభుత్వం విధానం

వస్తుందని...అప్పుడే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని సిఎం అన్నారు. మెక్కుబడి పనితీరుతో మార్పు రాదుఅనేక కష్టాలు, సవాళ్లను అధిగమించి సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేస్తున్నామని...వీటి ఫలితాలు రావాలంటే వాటి అమలు అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని సిఎం అన్నారు. మొక్కుబడి పనితీరుతో మార్పు రాదని...గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి పాలనలో స్పష్టమైన వ్యత్యాసం కనిపించేలా...మార్పు వచ్చింది అనే అభిప్రాయం వ్యక్తం అయ్యేలా అన్ని వ్యవస్థలు పనిచేయాలని సిఎం సూచించారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని....సాధ్యమైనంత ఎక్కువ టెక్నాలజీ వాడాలని సిఎం సూచించారు. శాఖల పనితీరుపై నిరంతరంగా సర్వేల ద్వారా నివేదికలు తెప్పిస్తామని సిఎం అన్నారు. ప్రజలిచ్చే రేటింగ్ పై వారానికి నాలుగు విభాగాలపై సమీక్ష చేస్తున్న సిఎం....ఈ రోజు దీపం పథకం, రేషన్ బియ్యం పంపిణీ, ఆర్టీసి సర్వీసులు, చెత్త నుంచి కంపోస్ట్ తయారీ వంటి కార్యక్రమాలపై ప్రజా స్పందనపై సమీక్ష నిర్వహించారు. ఈ విభాగాల్లో లబ్దిదారులు, ప్రజల నుంచి ఐవిఆర్ఎస్ ద్వారా, క్యూర్ కోడ్ ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా రివ్యూ చేశారు. ప్రతి ప్రభుత్వ శాఖలో పనితీరుపై పర్సెప్షన్ ట్రాకింగ్ చేస్తున్నామని... ప్రజల నుంచి నేరుగా వస్తున్న ఈ ఫీడ్ బ్యాక్ ను ప్రాతిపదికగా తీసుకుని పనితీరు మెరుగుపరుచుకోవాలని సిఎం అన్నారు. దీపం పథకందీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీ విషయంలో లబ్దిదారుల నుంచి అక్కడక్కడా ఫిర్యాదులు రావడంపై సిఎం అధికారులను వివరణ కోరారు. ప్రభుత్వం ఉచితంగా సిలిండర్లు ఇస్తుంటే...వాటిని డెలివరీ చేసే సమయంలో డబ్బులు అడుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై యాక్షన్ తీసుకోవాలని సిఎం సూచించారు. సిలిండర్ల డెలివరీలో ఫిర్యాదులు వస్తే...ఆ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎక్కువ ఫిర్యాదులు వస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లో డబ్బు అకౌంట్ లో జమ అయ్యిందా లేదా అనే విషయంలో ప్రజల నుంచి సమాచారం సేకరించగా... 48 గంటల్లో డబ్బు జమ అవ్వడం లేదు అని కొంత మంది ఫిర్యాదు చేశారు. దీనికి కారణాలు విశ్లేషించి... సాంకేతికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని సిఎం ఆదేశించారు.ఆర్టీసీ సర్వీసులుఆర్టీసీ సర్వీసులకు సంబంధించి సదరు బస్సు సమయానికి బయలుదేరిందా... నిర్థేసిరచిన సమయానికి గమ్యానికి తీసుకువెళ్లారా..బస్ స్టాండ్ లో సదుపాయాలు ఎలా ఉన్నాయి అనే అంశాలపై ప్రయాణికుల నుంచి తీసుకున్న ఫీడ్ బ్యాక్ పై చర్చించారు. ఆర్టిసి బస్సుల సేవలపై ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి ప్రతి బస్సులో క్యూ ఆర్ కోడ్ అందుబాటులో ఉంచాలని సిఎం తెలిపారు. బస్ స్టాండ్ లలో మౌళిక సదుపాయాలపై (తాగునీరు, టాయిలెట్లు, కుర్చీలు) ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేశారని నివేదిక చెప్పగా...దాన్ని సరిదిద్దాలని సిఎం సూచించారు. ఇప్పటికి 1100 బస్సుల్లో క్యూ ఆర్ కోడ్ పెట్టామని అధికారులు చెప్పగా....మొత్తం 11 వేల బస్సులతో పాటు బస్ స్టాప్ లు, బస్ స్టేషన్ లలో కూడా విరివిగా క్యూర్ ఆర్ కోడ్ ఉంచి...ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. అలాగే బస్ స్టాండ్ లలో ఉండే క్యాంటీన్ లలో ఆహారం, ధరలు వంటి వాటిపైనా ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని...తద్వారా నాణ్యమైన సేవలు అందేలా చూడవచ్చని సిఎం అన్నారు.చెత్త నుంచి కంపోస్ట్ తయారీపంచాయతీ రాజ్ శాఖ పరిధిలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన చెత్త నుంచి కంపోస్ట్ తయారీ కేంద్రాల పనితీరుపై ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. మీ గ్రామంలో కంపోస్ట్ తయారీ కేంద్రం ఉందా, పని చేస్తుందా...అది ఉపయోగపడుతుందా లేదా అనే ప్రశ్నలతో ఆయా గ్రామస్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. 5,859 గ్రామాల నుంచి ఈ మేరకు సమాచారం తీసుకున్నారు. ఈ కేంద్రాలు మరింత ఎఫెక్టివ్ గా పని చేయాలని ప్రజలు కోరుకుంటున్నట్లు సర్వే ద్వారా వెల్లడైంది. 2014-19 మధ్య కాలంలో చెత్త నుంచి కంపోస్ట్ తయారీ కేంద్రాలు ఏర్పాటు చేశామని...ఈ కార్యక్రమాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని...మళ్లీ అన్ని కేంద్రాలను వినియోగంలో తేవాలని సిఎం సూచించారు. దీనితో పాటు రేషన్



సరుకుల పంపిణీ పైనా ఫీడ్ బ్యాక్ ఆధారంగా సమీక్ష చేశారు. రేషన్ సరుకుల పంపిణీలో తీసుకోవాల్సిన దానికంటే ఎక్కువ ధర తీసుకుంటున్నారని అక్కడక్కడా లబ్దిదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులను సిఎం ప్రశ్నించారు. రేషన్ వ్యవహారంలో అవినీతి ఉండకూడదని స్పష్టం చేశారు. రేషన్ బియ్యం ఇంటింటికీ సరఫరా పై వస్తున్న ఫిర్యాదులపైనా లోతుగా విచారణ జరిపాలని సిఎం అధికారులను ఆదేశించారు.కేవలం చర్చలే కాదు...చర్యలు ఉండాలి!ప్రతివారం ఓ నాలుగు శాఖల్లో పథకాలు, కార్యక్రమాల అమలుపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని దానిపై సమీక్ష చేస్తానని సిఎం అధికారులకు తెలిపారు. ప్రతిశాఖ గాడిన పడాలని....సేవల్లో మార్పు కనిపించాలని సిఎం అన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ పై కేవలం చర్చించడమే కాదని...పొరపాట్లు, తప్పులు జరిగిన చోట సరిదిద్దాలని, అవినీతికి, నిర్లక్ష్యానికి పాల్పడిన చోట చర్యలు తీసుకోవాలని సిఎం అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అయ్యిందని....గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి వ్యవస్థలో, విభాగంలో మార్పు కనిపించాలని సిఎం స్పష్టం చేశారు. ఆయా పథకాలు, కార్యక్రమాల అమలు విషయంలో జిల్లాల వారీగా కూడా ర్యాంకులు ఇస్తామని...వెనకబడి ఉన్న జిల్లాల కలెక్టర్లు దీనికి అనుగుణంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## నుమాయిష్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

- 46 రోజుల పాటు కొనసాగిన నుమాయిష్




(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 17:**

నుమాయిష్ ను ఎలాంటి ఇబ్బందులు లేకుండా 46 రోజులు నిర్వహించిన సొసైటీ సభ్యులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదములను తెలిపారు,నుమాయిష్ ను లక్షలాది మంది సందర్శించి ఎంజాయ్ చేశారని మంత్రి తెలిపారు, నుమాయిష్ ద్వారా వచ్చే డబ్బుల ద్వారా 20 విద్యా సంస్థలు నడుస్తున్నాయనీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,ఇంకా విద్యా సంస్థలను పెంచుతాం. నుమాయిష్ కు ఇంకా ప్రాచుర్యం తెస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు,84 వ ఆల్ ఇండియా ఇండస్ట్రీయల్ ఎగ్జిబిషన్ -2025 నుమాయిష్ ముంగింపు వేడుకలకు హాజరై మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు, ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధి బృందం,సభ్యులు పాల్గొన్నారు,

## సోనియా కుటుంబం ముమ్మాటికీ హిందువులే

- వారంతా గాంధీ వారసులని ప్రపంచానికి తెలుసు
- జాతీయ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్
- సిఎం రేవంత్‌ను అభినందించిన అజయ్

**హైదరాబాద్,ఫిబ్రవరి17( వెలుతురు):**

గాంధీ కుటుంబానికి రాహుల్,ప్రియాంకలు వారసులని, వారు పక్కా హిందువులని జాతీయ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. రాహుల్ కుల, మతాలపై విమర్శలు వస్తున్న వేళ ..వారు పక్కా హిందువులేనని సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమక్షంలో స్పష్టం చేశారు. జై బాపు, జై సంవిధాన్ ప్రోగ్రాం కోసం ఇక్కడికి వచ్చానని, సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేశారు.. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందని జాతీయ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. కులగణన సిటీ స్కాన్ లాంటిదని, 46శాతం బీసీ లకు లోకల్ బాడీ ఎన్నికల్లో అమలు చేస్తోందన్నారు. కులగణన వలన వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇది గేమ్ చేయింజర్ లాంటిదని, దేశంలో అన్ని రాష్ట్రాల్లో కూడా కులగణన చేయాలన్నారు. బీజేపీ రాజ్యంగం మీద దాడి చేస్తుందన్నారు అజయ్ సింగ్ యాదవ్. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం మీద దాడి చేస్తుంటే.. రాహుల్ గాంధీ ఒక్కడే ప్రతి పక్ష నేతగా బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తుండన్నారు. మోడీ, అమిత్ షా లో ఈడీ,సిబిఐలతో కాంగ్రెస్ నేతపై లతో దాడి చేస్తున్నారని, మహారాష్ట్ర, హరియాన ఎన్నికల్లో కాంగ్రెస్ బాగా పుంజుకుందన్నారు. అంతేకాకుండా.. ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపర్లు ముద్దు అనేది కాంగ్రెస్ నినాదం.. ఓబీసీ విద్యార్థులు ఎలాంటి స్కాలర్ షిప్ లు,నీట్ లో సీట్లు పొందలేక పోతున్నారు.. కేంద్ర ప్రభుత్వం క్రిమిలేయర్ ను ఎత్తి వేయాలన్నార. కాంగ్రెస్ ముస్లిం పార్టీ కాదని, 2011 లో కులగణన చేశారన్నారు. 2014 లో ఎందుకు పార్లమెంట్ లో బిల్ పెట్టలేదని ఆయన వ్యాఖ్యానించారు. అంతకుముందు ఆయన సిఎం రేవంత్‌ను కలిశారు. ఇదే సందర్భంగా భాజపా నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు తెస్తామని.. ఈ బిల్లును 9వ షెడ్యూల్‌లో పెట్టించే దమ్ముందా అని సంజయ్‌ను ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో జరిగిన ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. 'బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీని ఒప్పించే దమ్ముందా.. బండి సంజయ్ దేశవ్యాప్త కులగణనకు మోదీని అడిగే సత్తా ఉందా? దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా భవిష్యత్తు బీసీలదే. భాజపా, భారాసలు బీసీ నేతను సీఎంని చేయగలవా? బీసీ నేతను సీఎం చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు.

## ఓ పెళ్లి మంటపంలో అరుదైన దృశ్యం

- దండలు మార్చుకున్నకెసిఆర్ దంపతులు



**గజ్వేల్,ఫిబ్రవరి17( వెలుతురు ):**

గజ్వేల్‌లో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఓ పెళ్లికి హాజరైన కెసిఆర్ దంపతులకు అక్కడ అనుకోని ఘటన ఎదురయ్యింది. సోమవారం కెసిఆర్ బర్త్‌డే కావడంతో నిర్వాహకులు దండలు తెచ్చి ఇవ్వడంతో కెసిఆర్ దంపతులు పరస్పరం మార్చుకున్నారు. ఇకపోతే కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్ కు అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో పాలు పలువురు కీలక నేతలు కేసీఆర్ ను కలవడానికి వచ్చారు. కేసీఆర్ ను కలిసి బర్త్ డే విషెస్ చెప్పారు. భారీగా తరలివచ్చిన అభిమానులకు కేసీఆర్ ఫామ్ హౌస్ బాల్కనీ నుంచి అభివాదం తెలిపారు. కేసీఆర్ ఇవాళ ఫిబ్రవరి 17న 71వ పుట్టిన రోజు జరుపుకుంటున్న సంగతి తెలిసిందే.. కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ గా బర్త్ డే విషెస్ చెప్పారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మంత్రి పొన్నం, ఏపీ డిప్యూటీ సీఎం పవన్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్, మంత్రి నారా లోకేష్ కేసీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో కూడా కేసీఆర్ బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు బీఆర్ఎస్ నేతలు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు,కార్యకర్తలు పాల్గొన్నారు. హరీశ్ రావు, కేటీఆర్,తలసాని పలువురు నేతలు 71 కిలోల కేక్ కట్ చేశారు.

# కేసీఆర్ 29 కులాలను బీసీ జాబితా నుంచి తొలగించడం వల్లే జనాభా తగ్గింది

- కేసీఆర్, కేటీఆర్ తో పాటు ఇంకా 3.1 శాతం కుటుంబాలు కులగణనలో పాల్గొనలేదు
- సీఎం రేవంత్ రెడ్డి సర్వే లో పాల్గొనడానికి మరొక అవకాశం ఇచ్చారు
- అందరూ సర్వేలో పాల్గొంటే బీసీ జనాభా మరింత పెరిగే అవకాశం ఉంది
- మోడీ కన్వర్టెడ్ బీసీ అంటే బీజేపీ నేతలు ఎందుకు ఉలిక్కి పడుతున్నారు
- నెహ్రూ, ఇందిరా, రాహుల్ పై ఎందుకు పనికిమాలిన ఆరోపణలు చేస్తున్నారు
- బీసీ కులగణన చేపట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణే
- సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ బీసీ ప్రజలు రుణపడి అంటారు
- కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్

### ఓబీసీ జాతీయ చైర్మన్ కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ ను గాంధీభవన్ లో మర్యాద పూర్వకంగా కలిసిన ఇందిరాశోభన్



**వెలుతురు హైదరాబాద్, ఫిబ్రవరి 17:**

బీసీ జాబితా నుంచి 29 కులాలను కేసీఆర్ నాడు తొలగించారని, దీంతో బీసీ జనాభా కాస్త తగ్గిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్ అన్నారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడారు. బీసీ కుల గణనలో అధికారులు ప్రతి ఇంటికి వెళ్ళి సర్వే చేసిన తరువాత వారితో సంతకం తీసుకున్నారన్నారు. ప్రతి కుటుంబ సభ్యుడితో మాట్లాడి డేటా పంట్రీ కూడా చేయడం జరిగిందన్నారు. గ్రామ, పట్టణ, జిల్లాల వారిగా బీసీ జనాభా డేటా పంట్రీ చేసి భద్రంగా పెట్టడం జరిగిందని, ఫలానా గ్రామంలో లేదా పట్టణంలో ఉన్న బీసీ జనాభాకు, ప్రభుత్వం దగ్గర ఉన్న లెక్కలకు ఏమైనా తేడా ఉంటే ఆధారాలతో రావాలని సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా తెలంగాణ సీపం రేవంత్‌రెడ్డి బీసీ కుల గణన చేపట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. 2014 ఆగస్టు 19న నాటి సీపం కేసీఆర్ రూ.24 కోట్ల ప్రజాధనంతో బీసీ కుల గణన చేపట్టారని అయితే అది బయటపెట్టలేదని ఆమె ఆరోపించారు. బీసీ జనాభా అప్పుడు 51 శాతం ఉందని, ఇప్పుడు 56.7 శాతం ఉన్నట్లు లెక్క తేలిందన్నారు. ఓసీ జనాభా అప్పుడు 21 శాతం, ఇప్పుడు 15 శాతం ఉందన్నారు. అయితే కేసీఆర్ 2014 జూన్ 2న సీఎం అయ్యారని, ఆగస్టులో బీసీ జనాభా గణనకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. అయితే బీసీలో ఉన్న 29 కులాలను ఆ జాబితా నుండి తొలగించారని, ఇది ప్రతి ఒక్కరు గమనించాలని ఆమె సూచించారు. బీసీ జాబితా నుండి తొలగించిన వారంతా ఓసీలయ్యారని అన్నారు. అందుకే బీసీ జనాభా తగ్గిందన్నారు. ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్‌తో పాటు 3.1 శాతం మంది సామాన్య జనం సర్వేలో పాల్గొనలేదని, వారు నమోదు చేసుకోవడానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మరొక అవకాశం ఇచ్చిందన్నారు. వారంతా నమోదు చేసుకుంటే బీసీ జనాభా సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆమె అన్నారు. కాని ఇవేవి తెలుసుకోకుండా ఎందుకు గగ్గోలు పెడుతున్నారని ఆమె ప్రశ్నించారు. బీజేపీ నేతలు రాహుల్ గాంధీ కులం గురించి మాట్లాడుతున్నారని ఆయనను ప్రశ్నించే నైతిక హక్కు బీజేపీ నేతలకు ఎక్కడిదని ప్రశ్నించారు. ఫిరోజ్‌ఖాన్‌ను నెహ్రూ ఒప్పుకోకపోతే గాంధీ దత్తత తీసుకున్న విషయం తెలియదా..? అన్నారు. మోడీ ఓసీ అని, బీసీగా కన్వర్ట్ అయ్యారని అదే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారన్నారు. ఆ విషయాన్ని అంగీకరించకుండా రాహుల్‌గాంధీ కుటుంబాన్ని దుమ్మెత్తిపోయడం ఏంటని నిలదీశారు. భారతదేశ చరిత్రలో నెహ్రూ, ఇందిరా, సోనియా, రాహుల్‌కు ప్రత్యేక పేజీ ఉందని, లేదని మీరు ఏమైనా నిరూపించగలరా..? అని నిలదీశారు. బీజేపీకి చెప్పుకోవడానికి దేశ చరిత్రలో ఎలాంటి పేజీ లేదని, చరిత్ర ఆన్న వారి పేజీ చింపి వేయాలని అనుకుంటున్నారాన్నారు. నెహ్రూ కుటుంబంపై ఆరోపణలు చేయడమంటే ఆకాశం మీద ఉమ్మివేయడమే అన్నారు. ఓబీసీ జాతీయ చైర్మన్ కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ ను గాంధీభవన్ లో మర్యాద పూర్వకంగా కలిసిన ఇందిరాశోభన్

## గాంధీ భవన్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సమావేశం



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 17:**

గాంధీ భవన్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ,గాంధీ భవన్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సమావేశం పాల్గొన్న దేశ ఓబీసీ ఛైర్మన్ అజయ్ సింగ్ టిపిసిసి ఓబీసీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో, ఛైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన సోమవారం నాడు గాంధీభవన్ లో టిపిసిసి ఓబిసి విభాగం విస్తృత స్థాయి సమావేశంనిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐసీసీ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ ,టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,టిపిసిసి కార్యనిర్వహక అధ్యక్షులు అంజన్ కుమార్ యాదవ్ ,నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి గా, తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ మరియు ఓబిసి డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల చైర్మన్లు, మండల అధ్యక్షులు, ఓబీసీ విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి ఓబిసి విభాగం ప్రతిపాదించిన 6 తీర్మానాలను, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ఆమోదించడం జరిగింది.దేశవ్యాప్తంగా కులగణన జరగాలని ఏఐసీసీ మాజీ అధ్యక్షులు మరియు లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ తీసుకున్న నిర్ణయాన్ని ఆమోదించడం.భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో , కులాల సర్వే పూర్తి చేసుకున్న సందర్భంగా, ఏఐసీసీ ఓబీసీ విభాగం చైర్మన్ కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ ను గౌరవించి సన్మానించుకోవడం.సామాజిక, కుల, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు రాజకీయ సర్వే నివేదికను ఆమోదించినందుకు మరియు శాసనసభ ప్రత్యేక సమావేశంలో ప్రకటన చేసినందుకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ని మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించుకోవడం. ప్రభుత్వంలో మరియు కాంగ్రెస్ పార్టీలో ఓబిసి విభాగం నాయకులకు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరడం.స్థానిక సంస్థల ఎన్నికలలో ఓబీసీ లకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరడం.కుల గణన అనే అంశం మన ప్రియమైన నాయకుడు రాహుల్ గాంధీ యొక్క ఆలోచన. ఈ సందర్భంగా , టీపీసీసీ ఓబీసీ విభాగం, రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు కులగణన ప్రాముఖ్యత గురించి ప్రచారం అజయ్ సింగ్ యాదవ్ చేయడానికి తమ వంతు కృషి చేస్తుందని తెలియజేయడం.ఈ 6 తీర్మానాలను లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ మరియు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే దృష్టికి తీసుకువెళ్లాలని ఏఐసీసీ జాతీయ ఓబీసీ విభాగం చైర్మన్ కెప్టెన్ అజయ్ సింగ్ తెలిపారు,

## చైనాను శత్రుదేశంగా చూడరాదన్న శామ్ పిట్రోడా

- శామ్ వ్యాఖ్యలతో కాంగ్రెస్‌లో తీవ్ర కలకలం
- బిజెపి నుంచి విమర్శల పరంపర
- కాంగ్రెస్‌కు సంబంధం లేదన్న జైరామ్ రమేశ్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి17( వెలుతురు ) :**



చైనా మనకు శత్రువు కాదు' అన్న పార్టీ సీనియర్ నేత శామ్ పిట్రోడా వ్యాఖ్యతో తమకు సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. పిట్రోడా అభిప్రాయాలు పార్టీ వైఖరిని ప్రతిబింబించవని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. తొలి నుంచి చైనాతో భారత్ అనుసరిస్తున్న వైఖరి ఇరు దేశాల మధ్య శత్రుత్వం పెంచుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా తెలిపారు. చైనాను భారత్ శత్రువుగా చూడవద్దని పేర్కొన్నారు. సోమవారం శామ్ మీడియాతో మాట్లాడారు. ఆ దేశం నుంచి వచ్చే ముప్పు ఊహకు అందని విధంగా ఉంటుందని హెచ్చరించారు. చైనాను గుర్తించడంతో పాటు గౌరవించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఇప్పటి నుంచి భారత్ తన వైఖరి మార్చుకొని చైనాను శత్రువులా చూడాటం మానుకోవాలని శామ్ సలహా ఇచ్చారు. 'చైనాపై శామ్ పిట్రోడా వ్యక్తం చేసినట్లుగా పేర్కొంటున్న అభిప్రాయాలు కచ్చితంగా భారత జాతీయ కాంగ్రెస్‌వి కావు. చైనా మన అతిపెద్ద విదేశాంగ విధానం, బాహ్య భద్రత, ఆర్థికపరమైన సవాల్‌గా కొనసాగుతుంది' అని రమేష్ తన పోస్ట్‌లో స్పష్టం చేశారు. పిట్రోడా తరచు చేసే వ్యాఖ్యలు ఆ పార్టీని వివాదాల్లోకి నెడుతుంటాయి. భారత్ దృక్పథం మారవలసిన అవసరం ఉందని, చైనాను శత్రువుగా భావించడాన్ని న్యూఢిల్లీ నిలిపివేయాలని పిట్రోడా ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సూచించారు. చైనా మొదటి నుంచి శత్రువు అనే భావనను మార్చుకోవలసిన అవసరం ఉందని అనుకుంటున్నాను. అది కేవలం చైనాకు కాదు, కానీ ప్రతి ఒక్కరికీ/ చైనా నుంచి ఏమి ముప్పు ఉందో నాకు తెలియదు. యుఎస్‌కు ఒక శత్రువును నిర్వచించే అలవాటు ఉన్న కారణంగా ఈ అంశాన్ని అతి చేశారని భావిస్తున్నాను' అని పిట్రోడా 'ఐఎఎన్ఎస్' వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. దేశ భిన్నత్వంపై పిట్రోడా గతంలో చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున వివాదాస్పదం అయిన నేపథ్యంలో ఆయనను నిరుడు ఒక నెలపైగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐఒసి) చైర్మన్ పదవి నుంచి తొలగించిన విషయం విదితమే.ఆ వ్యాఖ్యలు జాతి వివక్ష, వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. తన వ్యాఖ్యల నేపథ్యాన్ని, బిజెపి తన వ్యాఖ్యలను దురుద్దేశంతో తప్పుగా అన్వయించిందని ఆరోపించిన తరువాత పిట్రోడాను ఐఒసి చైర్మన్‌గా నిరుడు జూన్‌లో తిరిగి నియమించారు. ఆ సమయంలో తాను భవిష్యత్తులో ఎటువంటి వివాదానికీ తావు ఇవ్వబోనని పిట్రోడా 'హామీ ఇచ్చారు' అని జైరామ్ రమేష్ తెలిపారు, అయితే, పిట్రోడా ఆ మాటలను నిర్ద్వంద్వంగా ఖండించారు. అదిరమేష్ వ్యక్తిగత అభిప్రాయమని పిట్రోడా అన్నారు. కాగా, పిట్రోడా వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఆక్షేపించింది. పిట్రోడా వ్యాఖ్యలు చైనాకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు చేసే ప్రకటనలకు అనుగుణంగా ఉన్నాయని బిజెపి అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది విలేకరుల గోష్ఠిలో ఆరోపించారు. పిట్రోడా అభిప్రాయాలు కాంగ్రెస్ మనస్తత్వానికి ప్రతీక అని త్రివేది అన్నారు.

## చిలుకూరు పూజారి దాడి కేసు

- వీరరాఘవరెడ్డికి మూడు రోజుల పోలీస్ కస్టడీ

**హైదరాబాద్,ఫిబ్రవరి17( వెలుతురు ):**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్‌పై దాడి కేసులో నిందితుడు వీరరాఘవరెడ్డికి కోర్టు మూడు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. వారం రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని రాజేంద్రనగర్ కోర్టులోపోలీసులు పిటిషన్ వేయగా.. రేపట్నుంచి మూడు రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. వీరరాఘవరెడ్డిని పోలీస్‌కస్టడీకి ఇవ్వొద్దని అతడి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. బెయిల్ ఇవ్వాలని కోరారు. వాదనలు ముగిసిన అనంతరం నిందితుడికి మూడు రోజుల కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.





# సంపాదకీయం..

## కులగణన సర్వేతో ప్రభుత్వం అభాసుపాలు !

ప్రధాని మోడీ బిసి కాదు..ఆయన కులం తరవాత బిసిలో చేరింది...అందుకే మోడీ బిసి అయ్యారు. అందువల్ల ముందునుంచీ ప్రధాని మోడీ బిసి కాదు...ఈ విసయాన్ని ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తూ.. అసలు మోడీ బిసియే కాదని సెలవిచ్చారు. ఇప్పుడు మోడీ బిసి అయినంత మాత్రన ఒరిగేదేమీ లేదు. కానందువల్ల వచ్చే నష్టం కూడా లేదు. బిసి కులగణన సందర్భంగా జరుగుతన్న విమర్శలకు సమాధానం ఇచ్చే క్రమంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. నిజానికి రాజకీయాల్లో ఇలాంటి వ్యాఖ్యలే అస్థిరతకు కారణం అవుతాయి. తనకు రాజకీయల లబ్ది జరుగుతుందని భావించే సిఎం రేవం÷- ఈ వ్యాఖ్యలు చేశారు. ఇందులో సందేహం లేదు. దీనిని బిజెపి నేతలు సభజంగానే తిప్పికొట్టారు. సిఎం రేవంత్‌పైనా విరుచుకు పడ్డారు. రాహుల్ కులమేంటో చెప్పాలన్న డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలకు మేలుచేసేవి ఎంతమాత్రం కాదు. రెచ్చొగట్టే వ్యాఖ్యలతో రాజకీయాలను కలుషితం చేయరాదు. రాజకీయ నాయకులు అసలు విషయం మరచి, పాలనను మరచి ఇలాంటి వ్యాఖ్యలతో కాలక్షేపం చేస్తూ ఉంటారు. నిజానికి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 మాసాలు అవుతోంది. ఈ కాలంలో ఎన్ని మంచి పనులు చేశామో, ఎన్ని చేయలేకపోయామో ఆత్మవిమర్శల చేసు కోవాల్సి ఉంది. అలాగే కులగణనతో జరిగే లాభం అంతకన్నా లేదు. ఎందుకంటే కులగణనతో బిసి రిజర్వేషన్లు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి లేదు. అసెంబ్లీలో కులగణన సర్వే ప్రవేశ పెట్టిన ప్రభుత్వం ఓ రకంగా అభాసు పాలయ్యింది. అందుకే మరోమారు రీ సర్వేకు ఆదేశించింది. తొందరపడి సర్వే చేపట్టడం కేవలం రాహుల్‌ను సంతృప్తి పరచే రాజకీయ విన్యాసం తప్ప మరోటి కాదు. రాహుల్ ఆదేశాలను పాటించేందుకే ఉన్నానని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు..కనుక ఈ తతంగం అంతా అందుకోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలోనే తీవ్ర విమర్శలు రావడంతో కలుగణన రీసర్వే మొదలైంది. ఈనెల 28 వరకు కులగణనలో నమోదు చేసేందుకు ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రజలు మూడంచెల విధానంలో రెండోసారి సర్వే చేస్తోంది సర్కార్. మరోవైపు రీసర్వేపైనా వి విపక్షాలు మర్శలు గుప్పిస్తున్నాయి. చిత్తశుద్ధిలేని సర్వేలు ఎన్నిసార్లు చేసిన బూడిదలో పోసిన పన్నీరే అంటున్నాయి. తెలంగాణలో కులగణన తప్పుల తడక అంటూ విపక్షాలు, బీసీ , ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి విమర్శలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. కులగణనలో వివరాలు నమోదు చేసుకోనివారంతా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరుతున్నారు. రెండోసారి సర్వేకోసం మూడంచెల విధానాన్ని అధికారులు అమలు చేస్తున్నారు. ఆన్‌లైన్ తో పాటు ఆఫ్ లైన్‌లోనూ వివరాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుందని తెలిపారు. ఫోన్ చేసిన వారి ఇళ్లకి వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేసుకుంటున్నారు. కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా బీసీ కమిషన్ రంగంలోకి దిగింది. గతంలో నిర్వహించిన సర్వేలో మొత్తం కోటి 15లక్షల కుటుంబాలకు గాను కోటి12 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించింది. కులగణనలో పాల్గనని 3లక్షల 56వేల మంది కోసం రెండోసారి సర్వేకు అవకాశం కల్పించింది. మొత్తంగా సర్వే అభాసు పాలయ్యింది. పరస్పర విమర్శలు మిగిలాయి. మోడీ కులంతో పాటు, రాహుల్ కులం గురించి కూడా విమర్శలు రావడం చూస్తున్నాం. ఇకపోతే పాలనా పగ్గాలు చేపట్టిన తరవాత కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంలోనే రేవంత్ రెడ్డి కాలం గడిచి పోతోంది. ఢిల్లీ ప్రదక్షిణలకే సమయం సరిపోవడం లేదు. ఢిల్లీ నేతలు కూడా తరచూ తిప్పించుకునే పనిని మానడం లేదు. ఇకపోతే మంత్రులు ఎవరికి వారు యమునాతీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిస్థితి దినదినగండంగా ఉంది. స్పష్టమైన పనులు చేపట్టలేదు. పాలనలో దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ముద్ర పాలనపై ఇంకా పడలేదు. ఎందుకంటే కాంగ్రెస్ 15 నెలల పాలనలో ఏం జరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. కనీసం రేషన్ కార్డుల సంస్కరణలు జరగేలదు. కిలో బియ్యం ధరలను పెంచలేదు. ఖర్చులను తగ్గించుకోవడం లేదు. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రజలను ఎంతోకాలం నమ్మించలేమని కాంగ్రెస్ నేతలు తెలుసుకుంటే మంచిది. బిసి కులగణన లాంటిది హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం అభాసుపాలవుతోంది. రైతురుణ మాఫీ వల్ల లాభం కన్నా విమర్శలే ఎక్కువగా ఉన్నాయి. దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేరలేదు. రైతు రుణ మాఫీ చేసి కూడా విమర్శలు ఎదుర్కొంటున్నారు. రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు సక్రమంగా జరగలేదు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా నేతల్లో స్పష్టత లేదు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే సాధ్యమా అన్నది ఆలోచన చేయడం లేదు. పేదలకే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు అన్న ధృడవైఖరి కొరవడింది..మొత్తం మీద రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆశించిన మేర పనిచేయడం లేదన్న అభిప్రాయం వ్యాపిస్తోంది. ఈ వ్యతిరేక భావనను మొగ్గలోనే తొలగించని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత అప్రతిష్ఠపాలవుతుంది. కేంద్రంలోని కాంగ్రెస్ అధిష్టానం కూడా స్పష్టమైన నిర్ణయాలు ప్రకటించాలి. అదేపనిగా నేతలను ఢిల్లీకి పిలించుకుని కాలక్షేపం చేసే ప్రయత్నాలు మానుకోవాలి. లేకుంటు కాంగ్రెస్ మారదన్న ధృడవైరికి ప్రజలు రాగలరు.

# రాష్ట్ర కాంగ్రెస్‌లో అయోమయ పరిస్థితులు ?

- దీపాదాస్ మున్షీ మార్పు దేనికి సంకేతం
- మీనాక్షి నటరాజన్ నియామకం కలిసి వచ్చేనా



హైదరాబాద్,ఫిబ్రవరి17( వెలుతురు ):

తెలంగాణలో కాంగ్రెస్ శ్రేణులను ఏకతాటిపైకి తేవడం, ప్రభుత్వంతో సమన్వయం చేయడంలో కాంగ్రెస్ వ్యవహారాల రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ పూర్తిగా విఫలం అయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. ఆమె పెద్దగా ప్రభావం చూపలేకపోయార. అలాగే పార్టీ శ్రేణులు కలసి నడిచేలా చేయలేకపోయారన్న అపవాదు ఉంది. ఈ క్రమంలో అనూహ్యంగా అమెను మార్చారు. ఆమె స్థానంలో మీనాక్షి నటరాజన్ ను నియిమించారు. నిజానికి ఇది ఊహించని పరిణామం. ఇకపోతే బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో మునిగిందంటూ విమర్శలు చేస్తున్న సిఎం రేంవత్ , మంత్రులు తమ హయాంలో జరుగుతున్న అవినీతి గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అందకే అవినీతి విషయంలో కూడా ప్రభుత్వంపై విమర్శలు మొదలయ్యాయి. కొంత మంది మంత్రులు ఒంటెద్దు పోకడలతో ఉన్నారు. ఇలాంటి వారిని మందలించి దారికితేవడంలో దీపాదాస్ మున్షీ విఫలం అయ్యారు. అలాగే ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని కొందరు శాసనసభ్యులు వాపోతున్నారు. వారు ప్రత్యేకంగా గ్రూప్ మీటింగ్‌లు పెట్టుకుంటున్నారు. ఎమ్మెల్యేలలో నెలకొన్న ఈ భావన అసంతృప్తికి దారి తీయకముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేల్కొనడం మంచిది. అందుకే ముందుగా దీపాదాస్‌పై వేటు పడిందన్న విమర్శా ఉంది. పార్టీ ఫండ్ కోసం తెలంగాణపై ఆధారపడుతున్న కాంగ్రెస్ అధిష్ఠానం ప్రభుత్వ పనితీరు మెరుగుకు మార్గదర్శనం చేయలేని పరిస్థితిలో ఉంది. కర్ణాటక కాంగ్రెస్ నాయకులు చేతులెత్తేయడంతో ప్రతి అవసరానికీ కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై ఆధారపడుతోంది. ఈ కారణంగా ప్రభుత్వంలో అవినీతి పెరగడానికి ఆస్కారం ఏర్పడుతోంది. ఈ క్రమంలోనే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని మార్చడం ద్వారా కాంగ్రెస్ అధిష్ఠానం వ్యతిరేక సందేశం ఇచ్చిందని అంటున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారిష్టాలను అధిగమించలేదన్న భావన విస్తృతంగా ఉంది. ఈ కారణంగా ఎన్నికల ఫలితాల తర్వాత డీలా పడిపోయిన భారత రాష్ట్ర సమితిలో భవిష్యత్తుపై ఆశలు చిగురిస్తున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడే ప్రమాదం పొంచి ఉండటం కూడా రేవంత్ సర్కార్‌కు సవాలు కానుంది. సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పును ఇస్తుందో అన్న ఆసక్తి నెలకొంది. తమకు అనుకూలంగా తీర్పు వస్తుందన్న భరోసాలో బిఆర్ఎస్ ఉంది. సుప్రీం తీర్పు వల్ల ఉప ఎన్నికలు వస్తే ఫలితం ఎలా ఉంటుందోనన్న బెంగ పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలలో ఉంది. ఈ కారణంగా వారిలో కొందరు సొంతగూటికి చేరే ఆలోచన చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే రేవంత్ సర్కార్‌కు నైతికంగా దెబ్బ తినగలదు.. కేటిఆర్ పదేపదే చెబుతున్నట్లుగా ప్రజలు బిఆర్ఎస్ పాలనకోసం ఎదురుచూడడం లేదుగానీ, కాంగ్రెస్ ప్రభుత్వంపై మాత్రం పెదవి విరుస్తున్నారు. ఇకపోతే ఎదురుదాడి చేసే క్రమంలో సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న విమర్శలు లేదా వ్యాఖ్యలు లేనిపోని అనర్థాలను తీసుకుని వస్తున్నాయి.

# పెద్దగట్టు జాతరతో ట్రాఫిక్ ఆంక్షలు

- హైదరాబాద్-విజయవాడ మధ్య దారి మళ్లింపులు



హైదరాబాద్,ఫిబ్రవరి17( వెలుతురు ):

హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి మధ్య రాకపోకల సాగిస్తున్న వారు ట్రాఫిక్ హెచ్చరికలు గమనించి పోవాల్సి ఉంది. ఎందుకంటే హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.. సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర సందర్భంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పోలీసులు ఆంక్షలు విధించారు. లింగమంతుల స్వామి జాతర ఐదు రోజులపాటు జరిగనుంది.. ఈ జాతరకు లక్షలాదిమంది భక్తులు తరలివస్తున్నారు. తెలంగాణలో పెద్దగట్టు జాతరగా ప్రసిద్ధికెక్కిన లింగమంతుల స్వామి జాతర ప్రారంభమైంది. రాష్ట్రంలో మేడారం సమ్మక్క-సారలమ్మల జాతర తరువాత రెండవ అతిపెద్ద జాతరగా దీనికి పేరుంది. యాదవుల ఆరాధ్య దైవం లింగమంతుల స్వామి జాతర ఆదివారం అర్ధ రాత్రి కేసరం నుంచి పెద్దగట్టు దేవరపెట్టే రాకతో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఐదు రోజులపాటు జరగనున్న జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు. భక్తులు గజ్జెల లాగులు ధరించి, కత్తులు, కటర్లు, డప్పు వాయిద్యాలతో గుట్ట పైకి చేరుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.. దీంతో జాతర జనసంద్రమైంది.. కాగా.. సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర సందర్భంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పోలీసులు ఆంక్షలు విధించారు. జాతరకు వచ్చే భక్తులు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు జాతీయ రహదారిపై ఆంక్షలు విధించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను నార్కెట్‌పల్లి, నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ మీదుగా విజయవాడకు మళ్లిస్తున్నారు. అలాగే, విజయవాడ నుంచి వచ్చే వాహనాలను కోదాడ, మిర్యాలగూడ, నల్లగొండ, నార్కట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు మళ్లిస్తున్నారు..

# ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు

- రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు
- అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోడీ హెచ్చరిక




న్యూఢిల్లీ,ఫిబ్రవరి17( వెలుతురు ):

దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు పలు పరిసర ప్రాంతాల్లో సోమవారం భూకంపం సంభవించింది. తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో ప్రకంపనలు చోటుచేసుకోవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తెల్లవారుజాము కొద్ది సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు అయింది. ఢిల్లీతోపాటు నోయిడా, గురుగాం ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి. దేశ రాజధాని ఢిల్లీలో స్వల్ప భూప్రంకపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ ఎక్స్ వేదికగా తెలిపింది. భూకంప కేంద్రం లోతు కేవలం 5 కిలోమీటర్లు మాత్రమేనని స్పష్టం చేసింది. కొన్ని సెకన్ల పాటు మాత్రమే భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన జనం ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. మంచం నుండి కిటికీ వరకు ప్రతిదీ కదలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్ ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 4.0గా నమోదైంది. ధౌలా కాన్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజీ సమీపంలో 5 కిలోమీటర్ల భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రకంపనలు సంభవించిన సమయంలో భారీ శబ్దం వినిపించడంతో ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. ఢిల్లీలో సంభవించిన భూకంపంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని... అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని, ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. భద్రతా చర్యలు పాటించాలని, పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి. భద్రతా చర్యలు పాటించాలి. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ వెల్లడించారు.



# హర్వర్డ్ వర్సిటీ ర్యాపిడ్ ఫైర్ ఇంటర్వ్యూ

- అసక్తికరంగా సమాధానం ఇచ్చిన నీతా అంబానీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి17( వెలుతురు ) :

రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ ర్యాపిడ్ ఫైర్‌లో అడిగిన ఓ ప్రశ్నకు ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఆమె ఇచ్చిన రిప్లైతో వీక్షకులు చిరునవ్వులు చిందించారు. వారాంతంలో నీతా అంబానీ హార్వర్డ్ ఇండియన్ కాన్ఫరెన్స్ 2025లో పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన ర్యాపిడ్ ఫైర్ ఇంటర్వ్యూలో కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ప్రధాని మోద, ముకేశ్ అంబానీ వీరిలో మీకు ఎవరు గొప్ప అని అడగ్గా.. 'ప్రధాని నరేంద్రమోదీతో దేశానికి చాలా మంచి జరుగుతోంది. నా భర్త ముకేశ్ అంబానీతో మా ఇంటికి మంచి జరుగుతోంది' అని జవాబిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నవారంతా చిరునవ్వులు చిందించారు. తెలివైన సమాధానం ఇచ్చారంటూ చప్పట్లతో అభినందించారు. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఈనెల 15, 16 తేదీల్లో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక వార్షిక భారత సదస్సులో నీతా అంబానీ కీలకోపన్యాసం చేశారు. భారత వాణిజ్యం, విధానాలు, సంస్కృతి వంటి అంశాలపై మాట్లాడారు. ఆధునిక ప్రపంచంలో భారత కళలు, సంస్కృతిలోని వివిధ కోణాలు.. అవి పోషించే గణనీయమైన పాత్రపై చర్చించారు.ఈ సందర్భంగా నీతాకు అమెరికాలో అరుదైన గౌరవం లభించింది. దాతృత్వ, సామాజిక సేవా కార్యక్రమాలతో గ్లోబల్ ఛేంజ్ మేకర్‌గా నీతా అంబానీ నిలుస్తున్నారని మసాచుసెట్స్ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇందుకు గాను బోస్టన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మకమైన గవర్నర్ ప్రశంసాపత్రాన్ని నీతా అంబానీకి ఆ రాష్ట్ర గవర్నర్ మౌరా హీలీ అందజేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



హైదరాబాద్,ఫిబ్రవరి17( వెలుతురు ):

ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో సోమవారం చోటుచేసుకుంది... పోలీసుల వివరాల ప్రకారం... మండలంలోని గొట్టిగార్పల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న బైకును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి జిల్లా దవాఖానకు తరలించారు. మృతులను జహీరాబాద్ మండలం అర్జునాయక్ తాండాకు చెందిన రాథోడ్ శంకర్, పవన్‌గా గుర్తించారు. జహీరాబాద్ నుంచి సిద్ధాపూర్ తాండాలోని తమ బంధువుల ఇంటికి వెళు ్తండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వెంకట్ టంకసాల అకాల మరణం పట్ల చింతిస్తున్న మంత్రి సీతక్క



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 17:**
నిర్మాణ్ బోర్డు డైరెక్టర్‌గా, సమాజ మార్పుకు అంకితమైన వెంకట్ టంకసాల అకస్మాత్ మరణం ఎంతో బాధాకరమనీ మంత్రి సీతక్క అన్నారు, సమాజ మార్పు కోసం, ప్రజల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఆమె పేర్కొన్నారు,ఆయన సేవా గాథలు భవిష్యత్ తరాలను ప్రేరేపిస్తాయని మరి ముఖ్యంగా ములుగు జిల్లాలో సామాజిక కార్యక్రమాల కోసం వెంకట్ టంకసాల కృషి ఎంతో విలువైనదని మంత్రి సీతక్క తెలిపారు,వారి కుటుంబ సభ్యులకు, మిత్రులకు, మరియు నిర్మాణ్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని మంత్రి సీతక్క ఈ సందర్భంగా తెలిపారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కు లను లబ్ధిదారులకు అందజేసిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 17:**
సోమవారం రోజున ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ గారి ఆదేశాల మేరకు హిమాయత్ నగర్ కు చెందిన రెండు కల్యాణ లక్ష్మి మరియు రెండు షాదీ ముబారక్ చెక్కు లను లబ్ధిదారైనా అంబికా, సుజాత, ఫర్హానా, నఫీసా బేగం, లను హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మరియు ఎమ్మార్వో సంధ్యారాణి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రియ రాజ్, సంజీవరెడ్డి, అశ్విన్, ఓం ప్రకాష్, మోషిన్, జైస్వాల్, సందీప్, శివ, శేఖర్, తాహిర్, జగదీష్, పాషా తదితరులు పాల్గొన్నారుద.

## బీసీలకు విద్యా,ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలి

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 17:**
బీసీలకు విద్యా ఉద్యోగ రంగాల్లో కూడా 42% రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించడంతో పాటు విద్యా,ఉద్యోగ రంగాల్లో కూడా 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించే విధంగా చట్టబద్ధత చేయాలని ఆయన కోరారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం పదవులు ఇవ్వాల్సిందేనని అన్నారు. బీసీలందరు కులాలకు అతీతంగా ఐక్యంగా ఉండి మన హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటాలు చేసినప్పుడే ప్రభుత్వాలు బయపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ అల్లుడు డి.సందీప్ రాజు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బహుజన సంక్షేమ సంఘం నేతలు



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 17:**
వారాసిగూడలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గారి అల్లుడు డి సందీప్ రాజు గారి జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొని అతనికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్, ఓయూ జేఏసీ ఛైర్మన్ బండి నరేష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చంద్రమోహన్ రాయ్ పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలి

- దళితులపై జరిగే దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం.
- డి హెచ్ పి ఎస్ రాష్ట్ర సమావేశాలు మార్చి 10,11,12 వేములవాడ పోస్టర్ విడుదల.



**హైదరాబద్ వెలుతురు ఫిబ్రవరి 17:**
గత పది సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం దళితులకు చేసింది శూన్యం. బిజెపి పాలనలో దళితులకు రక్షణ లేదు. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కొరకు దళిత జాతి చైతన్యవంతం కావాలి. అని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రాష్ట్ర సమావేశం 2025 మార్చి 10,11,12 వేములవాడ లో జరిగే పోస్టర్ విడుదల రాజ్ బహుదూర్ గౌరు హల్ లో డి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె యేసు రత్నం, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే సహదేవ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కే వెంకటస్వామి, రాష్ట్ర కోశాధికారి ఏ రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం సుదర్శన్, రాష్ట్ర సమితి సభ్యులు సిహెచ్ శ్రీనివాస్ తో కలిసి పోస్టర్ విడుదల చేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఏదో ఒక మూల ప్రతీ మూడు నిముషాలకు ఒక దళితుని మీద దాడి జరుగుతోందని, ప్రతీరోజు ఒక దళితుని ఇల్లు తగులపెట్టబడుతోందని, ప్రతీ వారం రోజులకు ఒక దళిత మహిళ అత్యాచారానికి గురవుతోందని నేషనల్ ఎస్సీ కమీషన్ వెల్లడించింది. తాజాగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న సందర్భాల్ని కూడా పై జాబితాలో చేర్చాల్సి ఉంది. దళితులకు రక్షణను కల్పించాల్సిన ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నది పాలకులే. ఏడేండ్ల లోపు శిక్షపడితే స్టేషన్ బెయిల్ ఇవ్వడమే అడ్డంకిగా మారుతున్నది. తాజాగా వట్టినాగులపల్లిలో దళితుల మీద దాడిలో కూడా దోషులకు ఇదే వరం కానుంది. దేశవ్యాప్తంగా దళితులకు కనీస రక్షణ కరువవుతున్నది. మోదీ ప్రధాని అయ్యాక సుమారు రెండు లక్షల దాడులు జరిగినట్టు కేంద్ర సామాజిక న్యాయ శాఖ ప్రకటించింది. ప్రతీ చిన్న విషయంలోను దళితులనే టార్గెట్ చేయడం బీజేపీ పాలనలో పరిపాటిగా మారింది.

దేశాన్ని విస్మయానికి గురిచేసిన గిరిజనుడిపై మూత్ర విసర్జన, మణిపూర్‌లో ఇద్దరు గిరిజన యువతులను వివస్త్రలుగా చేసి ఊరేగించిన ఘటన వంటివన్నీ ఇందులో భాగమే. అయినా సరే వీటి మీద మన మోదీగారు నోరు విప్పరుగాక విప్పరు. అదే సనాతన ధర్మం అంశంలో మాత్రం దాడులు తిప్పి కొట్టాలంటూ దేశ ప్రజలను రెచ్చగొట్టడంలో ముందుంటు న్నారని అన్నారు.

# ఈరోజు ప్రైవేటు ఆసుపత్రులకు చట్టాలపై అవగాహన సదస్సు

- తేది 18.02.2025 రోజున మధ్యాహ్నం 1.00
- గంటలకు హరిహర కళ భవన్ , సికింద్రాబాదులో సమావేశం
- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.జె. వెంకటీ

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 17:**



హైదరాబాద్ జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్ లు,అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, డెంటల్ ఆస్పత్రులు, క్లినిక్లు, ఆయుష్ క్లినికులు విధిగా చట్టాలపై అవగాహన కలిగి, చట్టంలో ఉన్న రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పాటించి సేవలు అందించాలని, తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ జిల్లా లోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులు తగిన వసతులు, సదుపాయాలు, అర్హత కలిగిన డాక్టర్లు సిబ్బందిచే నాణ్యమైన సేవలు రోగులకు అందించాలన్నారు. అన్ని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలకు, మెడికల్ డైరెక్టర్లకు, గైనకాలజిస్టులకు, రేడియోలజిస్టులకు , డాక్టర్లు,ఆయుష్ డాక్టర్లు,డెంటల్ డాక్టర్లు తేదీ 18.02 2025న మధ్యాహ్నము 1.00 గంటలకు హరిహర కళాభవన్ , సికింద్రాబాదులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టు, లింగ నిర్ధారణ నిషేధ చట్టము, గర్భస్రావ నిషేధ చట్టము మరియు సరోగసి చట్టముపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపినారు. ఈ అవగాహన సదస్సుకు అన్ని ప్రైవేటు ఆసుపత్రుల యజమానులు, మెడికల్ డైరెక్టర్లు, రేడియోలజిస్టులు గైనకాలజిస్టులు , డాక్టర్లు, ఆయుష్ డాక్టర్లు, డెంటల్ డాక్టర్లు,విధిగా హాజరై, చట్టాలపై అవగాహన పొంది, చట్టాల పైన ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఈ కార్యక్రమం సరియైన వేదిక అని కావున తప్పకుండా హాజరు కావాల్సిందిగా అయన విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనుదీప్ దురిశెట్టి కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ హైదరాబాద్ పాల్గొంటున్నారు. డాక్టర్. రవీంద్ర నాయక్, డైరెక్టరు, ప్రజారోగ్య & కుటుంబ సంక్షేమం, తెలంగాణ , డాక్టర్. మహేష్ కుమార్ , ఛైర్మన్ , తెలంగాణ మెడికల్ కౌన్సిల్, ఆయుష్ అడిషనల్ డైరెక్టర్స్, తెలంగాణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రెసిడెంట్ డాక్టర్. భాస్కర్ రావు, సెక్రటరీ గోవిందా హరి, ఐఎంఏ, తాన, FOGSI,, రేడియో లాజిస్ట్, డెంటల్ అసోసియేషన్ ప్రతినిధులు , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఫైర్ అధికారులు, బయో మెడికల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు పాల్గొంటున్నారు.

# ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలి

- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి జె. వెంకట్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 17:**
ఆరోగ్య సిబ్బంది , ఆరోగ్య, ఆశా కార్యకర్తలు నిరంతరము గృహములను సందర్శించి ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించి, అవసరమైతే సమీప ఆరోగ్య కేంద్రాలకు తరలించి ప్రాథమిక వైద్య, చికిత్సలు అందించాలన్నారు. సోమవారము పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పురానపూలులో , పానీపూర క్లస్టర్ పరిధిలోని ఆరోగ్య సిబ్బందికి, సూపర్వైజర్లకు మరియు మెడికల్ ఆఫీసర్లకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రతి ఒక్కరూ విధులను బాధ్యతగా నెరవేర్చాలని, అందరికీ ఆరోగ్య సేవలు అందించాలని, గర్భిణి స్త్రీలు అందరిని 12 వారాలలోపే నమోదు చేయాలని , వారికి గర్భిణీ పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరుగుటకు ప్రోత్సహించి కృషి చేయాలన్నారు. పుట్టిన వెంటనే మరియు సమయానుకూలంగా అవసరమైన టీకాలు ఇవ్వాలన్నారు. ఆరోగ్య ఆశ కార్యకర్తలు తమ పరిధిలోని ప్రతి గృహాన్ని సందర్శించి మాతా శిశు సంరక్షణ సేవలు మరియు 30 సంవత్సరములు పైబడిన వారి అందరి కి రక్తపోటు, మధుమేహము మరియు క్యాన్సర్ వ్యాధులను గుర్తించుటకు స్క్రీనింగ్ నిర్వహించి, అనుమానితులను ఆరోగ్య



కేంద్రాలకు తరలించి, వైద్యాధికారిచే నిర్ధారించి తగు చికిత్స అందించాలన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించి కుష్టి వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. అందరూ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, బస్తీ దవఖానాల మెడికల్ ఆఫీసర్లు ప్రభుత్వ నిర్దేశిత పనివేళలో విధులు నిర్వహించాలని, రోగులకు అవసరమగు వైద్య చికిత్సలు అందించాలని, తమ పరిధిలోని అన్ని ఆరోగ్య కార్యక్రమాల నిర్దేశి త లక్ష్యాలు సాధించాలని, సమీక్ష సమావేశంలో ప్రతి ఆరోగ్య, ఆశా మరియు మెడికల్ ఆఫీసర్ల యొక్క సాధించిన ఆరోగ్య లక్ష్యాలపై సమీక్షించినారు. ఈ సమావేశంలో సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ మరియు పానీపూర క్లస్టర్ పరిధిలోని మెడికల్ ఆఫీసర్లు పాల్గొనినారు.

# "మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ సాధించడం ఎలా " అనే అంశంపై గానిట్స్, హైదరాబాద్‌లో సదస్సు




**హైదరాబాద్, వెలుతురు 17 ఫిబ్రవరి 2025:**
"మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ సాధించడం ఎలా" అనే సదస్సును జి. నారాయణమ్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ లో విజయవంతంగా నిర్వహించబడింది. వింగ్స్ మీడియా మరియు జి5 మీడియా గ్రూప్ సంయుక్తంగా 21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . యూపీఎస్సీ మాజీ ఛైర్మన్ డా. డి.పి. అగర్వాల్ విద్యార్థులతో మాట్లాడుతూ , సివిల్ సర్వీసెస్ పరీక్షలో విజయాన్ని సాధించేందుకు దృఢ సంకల్పం మరియు పట్టుదల ఎంతగానో అవసరమని వివరించారు. ప్రతిదీ పెద్దగా ఆలోచించే మంత్రాన్ని పాటిస్తూ కెరీర్ లో మంచి నాయకులుగా ఎదగాలనే లక్ష్యాన్ని మదిలో పెట్టుకోవాలని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు సివిల్ సర్వీసెస్ పరీక్షలకు అధిక సంఖ్యలో హాజరవుతున్నారని, ప్రతి సంవత్సరం దాదాపు మూడు లక్షల మంది ఇంజనీర్లు పరీక్ష రాస్తున్నారని ఆయన తెలిపారు. 2st సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఛైర్మన్ శ్రీ పి. కృష్ణప్రదీప్ మాట్లాడుతూ, సివిల్ సర్వెంట్స్ కు ఉన్న అధికారాన్ని వివరించారు. 2008లో కేరళలో వచ్చిన మహా వరదల్లో 2.5 లక్షల మంది ప్రజలను కేవలం 48 గంటల్లోనే సురక్షిత ప్రాంతాలకు తరలించిన ఐఏఎస్ అధికారి శ్రీ కృష్ణ తేజ గారి ఉదాహరణను ప్రస్తావిస్తూ, సమాజ సేవలో ఒక అధికారి ఎలాంటి ప్రభావాన్ని చూపగలడో వివరించారు. 21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ చీఫ్ మెంటార్ డా. భవాని శంకర్ UPSC పరీక్షపై పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా అవగాహనా ఇచ్చారు . UPSC పరీక్షలో విజయం సాధించాలంటే క్రమశిక్షణ చాలా అవసరం అని అన్నారు GNITS అల్యూమ్ని రిలేషన్స్ అండ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డీన్ డా. బి. వెంకటేశులు, కార్యక్రమానికి స్వాగతం పలుకుతూ "సివిల్స్ ఆస్పిరెంట్స్ క్లబ్" ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. UPSC కు సిద్ధమయ్యే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె. రమేశ్ రెడ్డి, డీన్ (అడ్మినిస్ట్రేషన్) శ్రీ జి.వి. అవధాని, వింగ్స్ మీడియా ఎడిటర్ శ్రీ గణేశ్, అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరయ్యారు.



# రంగారెడ్డి జిల్లా ప్రజావాణికి 64 ఫిర్యాదులు

## - ఆర్ ఆర్ జిల్లా కలెక్టర్



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 17:**

ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులనుఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతలతోకలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసంనిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ – 41, ఇతర శాఖలకు – 23, మొత్తం 64 దరఖస్తులు అందాయని తెలిపారు,

అనంతరం జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి ఏర్పకుండాముందస్తు చర్యలు చేపట్టాలని, పైప్ లైన్లు మరమ్మత్తులు చేయించి నీటిఎద్దడిని నివారించాలని తెలిపారు. వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయో గుర్తించి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. లీకేజీ మరమ్మతులు ఏమైనా ఉంటే వాటిపై దృష్టి పెట్టి ఎక్కడ త్రాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో మండల మున్సిపల్ పరిధిలో అధికారులు సమన్వయంతో పనిచేసే రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా నీటి పంపులు,మోటర్లు, వాల్స్ లు పైపులకు సంబంధించి మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆయా గ్రామాలు నీటి సరఫరా అధికారులు సందర్శించి అందుకు కావలసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో గ్రౌండింగ్ అయిన పనులు పెండింగులో ఉంటే వెంటనే పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు,



# ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

- **కూకట్ పల్లి చిత్తారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేటర్...**
- **కేక్ కటింగ్ లు, విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ...**
- **కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి పదవి చేపట్టి ప్రజలకు అండగా ఉండాలి... కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...**



**కూకట్ పల్లి ఫిబ్రవరి 17: వెలుతురు:**



తెలంగాణ రాష్ట్ర ప్రదాత, జన హృదయ నేత, తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ లు ముఖ్య అతిథులుగా హాజరై కార్పొరేటర్ తో కలిసి చిత్తారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు నాటి కేక్ కట్ చేశారు. అనంతరం రిక్షా పుల్లర్స్ ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్తూ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా నిలిపిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని మళ్లీ ముఖ్యమంత్రి పదవి చేపట్టి ప్రజలకు అండగా ఉండాలని కోరారు. కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ శ్రేణులు అందరూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని వారు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,



పెన్షన్లు, రైతు బందు, సంక్షేమ పథకాలు అందక ప్రజలు ఆఫీసులో చుట్టూ తిరుగుతూ ఎంతో ఇబ్బంది పడుతున్నారని ప్రజలు కాంగ్రెస్ కు ఎందుకు ఓటు వేశామని బాధపడుతూ మల్లి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముక్క పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, వేముల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య ను మహిళ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## - అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

**వెలుతురు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఫిబ్రవరి 17:**

ప్రభుత్వం అందించే నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను మహిళ విద్యార్థులు అందిపుచ్చుకొని లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా మార్గాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా తెలిపారు.శామీర్ పేట్ లో నిర్వహిస్తున్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ, పిజి మహిళా కాలేజీ జగద్గిరిగుట్ట మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ విద్యార్థులు తమకంటు లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా మార్గలను ఎంచుకొని లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు.అదనపు కలెక్టరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీని తనిఖీ చేసారు. విద్యార్థులు చేసిన



పరిశోధనలను అదనపు కలెక్టరు పరిశీలించారు. కాలేజీలో మౌళిక వసతులు సరిగా ఉన్నాయా అని విద్యార్థులను



అడిగితెలుసుకున్నారు. విద్యార్థులకు సరిపడా కంప్యూటర్లు, ల్యాప్ టాప్ లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మెను ప్రకారం భోజనం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. మెను చార్ట్, కాలేజీలోని వంట శాల, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ ఇష్రత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహానేత కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**మేడిపల్లి వెలుతురు ఫిబ్రవరి 17:**

భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకలలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నగర పరిధిలోని వివిధ డివిజన్లలో వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటడం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేయడం మొదలైన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి,



తొమ్మిదిన్నర ఏండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి, అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన మహానేత కేసీఆర్ దీర్ఘాయుష్యంతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, లేతాకుల మాదవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, యాసరం శ్రీనివాస్, పింగళి జోగిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళలు, యువత, అనుబంధ సంఘాలు,పార్టీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు సీపీఎం ధర్నా

- **పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి**
- **రామోజీ ఫిల్మ్ సిటీ సంస్థ పై కేసు నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్**




**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 17:**

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలాలను ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ముందు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు, అనంతరం సీపీఎం జిల్లా కార్య దర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ గతంలో వై ఎస్ రాజశేఖరరెడ్డి పాలన లో రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ వద్ద గల రామోజీ ఫిలిం సిటీలో పేద ప్రజలకు ఇండ్ల స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ ఇండ్ల స్థలాల ను పేదలకు పంపిణీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు,7 వందల మంది లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలను ప్రభుత్వం కేటాయించిందని అయితే రామోజీ ఫిల్మ్ సిటీ వారు అనేక ఇబ్బందులను గురి చేస్తున్నారని యాదయ్య ఆరోపించారు , రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మాణ సంస్థ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో తాము తీవ్ర స్థాయిలో ఆందోళన చేపడతామని యాదయ్య హెచ్చరించారు , ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# ఎల్ బి నగర్ లో బస్- బైక్ డీ

## గాయపడిన బైకర్



**వెలుతురు, ఎల్ బి నగర్, ఫిబ్రవరి 17:**

ఎల్ బి నగర్ లో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది , ఓ వ్యక్తి తన బైక్ పై ఎల్ బి నగర్ నుంచి నాగోల్ వైపు కూ వెళుండగా కామినేని హాస్పిటల్ బస్ స్టాప్ వద్ద బైక్ పై వెళుతున్న గోపాల కృష్ణ అనే వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించారు , ప్రస్తుతం చికిత్స పొందుతున్న బాధితుడు గోపాల కృష్ణ ఈ సంఘటన పై ఎల్ బి నగర్ పోలీసులు విచారణ జరుపుతున్నారు .

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి ఫిబ్రవరి 17 వెలుతురు:**

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మహాత్మాగాంధీ నగర్ లో 17 లక్షల రూపాయల నిధులతో పలు గల్లీలలో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, నాగభూషణం, మురళి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ప్రజావాణి లో 77 ఫిర్యాదులు

## - అదనపు కలెక్టర్

**వెలుతురు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, ఫిబ్రవరి 17 :**



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియల తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ( 77 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ



వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# కూకట్ పల్లి ఆర్ వి టూర్స్ అండ్ ట్రావెల్స్ లో లక్కీడ్రా..

## పదిమంది యాత్రికులు విజేతలుగా నిలిచి ఉచిత యాత్రను కైవసం చేసుకున్నారు...




**కూకట్ పల్లి ఫిబ్రవరి17 వెలుతురు:**
దేశంలోనే టాప్ ట్రావెల్ సంస్థల్లో ఒక్కటిగా పేరుగాంచిన ఆర్ వి టూర్స్ అండ్ ట్రావెల్స్ గత కొద్దీ రోజులుగా హైదరాబాద్, బెంగుళూరు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ప్రొద్దుటూరు, నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, కర్నూల్, సిద్దిపేట, కరీంనగర్ లో నిర్వహించిన ట్రావెల్ ఎక్స్పో 2025 కు అనూహ్య స్పందన లభించింది. వేలాదిమంది యాత్రికులు ఈ ఎక్స్పో ద్వారా తమకు నచ్చిన టూర్ ప్యాకేజీలను బుక్ చేసుకుని భారీ డిస్కౌంట్లను పొందడమే కాకుండా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డిప్ లో పదిమంది విజేతలుగా గెలుపొంది ఉచిత టూర్లను బహుమతులుగా దక్కించుకున్నారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్- కూకట్పల్లిలో గల తన కార్యాలయంలో సంస్థ చైర్మన్ ఆర్.వి రమణ ముఖ్య అతిథులు, కస్టమర్లు, మీడియా సమక్షంలో నిర్వహించిన లక్కీ డిప్ లైవ్ కార్యక్రమంలో విజేతలను ప్రకటించారు. మొదటి బహుమతి యూరప్ టూర్ ను – పి. లత (కూపన్–నెంబర్ – 0680 ), రెండవ బహుమతి దుబాయ్ టూర్ ను – కుర్రే నారాయణ (కూపన్–నెంబర్ – 1630 ), మూడవ బహుమతి శ్రీలంక టూర్ ను- పి. మాధవి (కూపన్–నెంబర్ – 3588), నాల్గవ బహుమతి బ్యాంకాక్ టూర్ ను- ఆళ్ళ శివకుమారి (కూపన్–నెంబర్ – 1141), ఐదవ బహుమతి శ్రీనగర్ టూర్ ను – ఎన్. స్వరూప (కూపన్–నెంబర్ – 3326), ఆరవ బహుమతి చార్ ధామ్ టూర్ ను – దోమ గాయత్రి (కూపన్–నెంబర్ – 2682), ఏడవ బహుమతి తమిళనాడు టూర్ ను – కాంతల మాధవి (కూపన్–నెంబర్ – 3366 ), ఎనిమిదవ బహుమతి : కర్ణాటక టూర్ ను – చీదల్ల నరసింహ రావు (కూపన్–నెంబర్ – 2165), తొమ్మిదవ బహుమతి ఒడిస్సా టూర్ ను- పారిపల్లి శ్వేత (కూపన్–నెంబర్ – 4870 ) దక్కించుకోగా , పదవ బహుమతి కాశీ -అయోధ్య టూర్ ను -సబ్బెళ్ల సోమిరెడ్డి (కూపన్–నెంబర్ – 2266) దక్కించుకున్నారు. ఈ సందర్భంగా విజేతలు మాట్లాడుతూ ఆర్.వి సంస్థ ద్వారా చక్కటి సౌకర్యాలను సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే కాకుండా భారీ డిస్కౌంట్లతో పాటు ఇటువంటి టూర్లను ఫ్రీగా అందిచండం చాలా హర్షించదగ్గ విషయమని ఆనందాన్ని వ్యక్తం చేసారు. అలాగే సంస్థ చైర్మన్ ఆర్.వి రమణ మాట్లాడుతూ ఎంతో ఆధ్యాత్మికత గల భారత దేశంలో గల పుణ్య ప్రదేశాలను చూసే భాగ్యాన్ని ప్రజలకు కలిగించాలన్న ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే దేశం నలుమూలల ఉన్న ప్రతి ఒక్కరికి తమ సేవలు అందేవిధంగా తమ సంస్థలను విస్తరింపజేస్తున్నామని అన్నారు. తమ సేవలను ఆదరిస్తూ ఆనందిస్తూ తమను ప్రోత్సహిస్తున్న తమ కస్టమర్లు శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఆర్.వి రమణ తో పాటు పలువురు ప్రముఖులు ,కస్టమర్లు కార్యలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే యువత...

- కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 50,000 పైగా ప్రభుత్వ ఉద్యోగాలు..
- ఫోర్త్ సిటీతో హైదరాబాద్ మరింత ఖ్యాతి
- సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనతో ఎన్నో కంపెనీల రాక...
- కంపెనీల ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు..
- కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో యువత చేరిక..



**కూకట్ పల్లి ఫిబ్రవరి 17 వెలుతురు:**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే 50 వేల ఉద్యోగాలు నోటిఫికేషన్ వేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర యువత ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సోమవారం ఎస్ఎస్ఆర్ కార్యాలయంలో యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శేరి సతీష్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి లక్షలాది కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకువచ్చారన్నారు. విదేశీ కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడం వల్ల యువతకు ఉపాధి రంగాల్లో అవకాశాలు కాంగ్రెస్ పార్టీలో చేరిన యువతకు సముచిత స్థానం లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శేరి భువన్ రెడ్డి, పీటర్ వీరా, జి ఆర్ పి నాయక్, సాయి, గణేష్, లోకేష్, అరవింద్, అశోక్, వెంకీ, దినేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అసాధ్యాలను సుసాధ్యం చేద్దాం బ్రాహ్మణులు వ్యాపార రంగాలలో కూడా రాణించాలి

- టీపీసీసీ అధికార ప్రతినిధి, ఎస్ ఈ ఏ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం...



**కూకట్ పల్లి ఫిబ్రవరి 17 వెలుతురు:**
కూకట్ పల్లి లోని లోధా క్లబ్ హౌస్ లో సోమవారం సనాతన ఎంటర్ ప్రెన్యూర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 150 మంది బ్రహ్మణ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. ముఖ్య అతిధులుగా టీపీసీసీ అధికార ప్రతినిధి, ఎస్ ఈ ఏ జాతీయ అధ్యక్షులు సత్యం శ్రీరంగం, వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ బి రామ్, జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పీసపాటి, బోర్డు ఆఫ్ ట్రస్టీస్ శ్రీ సివిఆర్ మూర్తి , శ్రీకాంత్ గోటేటి , వ్యవస్థాపకలు అమ్రీత్ ముళ్ళపూడి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సభ్యులను వ్యాపారవేత్తలుగా ప్రోత్సహించే విధంగా అన్ని జిల్లాల స్థాయిలో తెలంగాణాలో సనాతన ఎంటర్ ప్రెన్యూర్స్ అసోసియేషన్ విస్తరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట లలో రాష్టాలలో ఉందని, బ్రాహ్మణులు కూడా వ్యాపార రంగాలలో కూడా రాణించగలరని నిరూపించాలన్నారు. వ్యాపార వేత్తలకు పెట్టుబడులకు బెస్ట్ ప్లేస్ తెలంగాణ రాష్టం రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, వ్యాపార వేత్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు

- జడల రామలింగేశ్వర స్వామి సన్నిధిలో భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం
- బిఆర్ఎస్ నకరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివప్రసాద్ యాదవ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 17**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా నీర్నంల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నకరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివప్రసాద్ యాదవ్ చెరువుగట్టు జడల రామలింగేశ్వర సన్నిధిలో నిండు నూరేళ్లు ఉండాలని, అష్ట ఆయురారోగ్యాలతో ఆరోగ్యంగా ఉండాలని కల్వకుంట్ల చంద్రశేఖర రావు పేరు మీద అర్చన చేయించడం జరిగింది. తదునంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది.



సోమవారం రోజున కేంద్ర మంత్రివర్యులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కిషన్ రెడ్డి, కె వి ఎల్ ఎన్ రెడ్డి (రాజు) గారి తండ్రిగారు మరణించిన సందర్భంగా కల్వల భూపాల్ రెడ్డి గారి ఫోటో కి పూలమాలవేసి నివాళులర్పించారు
జనగామ వెలుతురు ఫిబ్రవరి 17:

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు

- రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో పండ్ల పంపిణీ



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 17**
తెలంగాణ జాతిపిత ఉద్యమ రథసారథి టిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం ఏరియా ఆసుపత్రిలో, పేషెంట్ల అందరికీ పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా చంద్రశేఖర రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్. రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి. మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, బాలగోని నరసింహ, ఎండి అమీర్, మాజీ సర్పంచులు రేఖ యాదయ్య, బందెల యాదయ్య ,జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్కే చాంద్ ,పట్టణ కార్యదర్శి జాడ సంతోష్. నాయకులు బత్తుల వెంకన్న, కూనూరు ముత్తయ్య, మిర్యాల మల్లేశం, లవణం రాము, బాలగోని శివ, రామిని లక్ష్మణ్, బొడ్డు అల్లయ్య, ఎండి అజాస్ ,పెద్ద బోయిన మురళి, జంగిలి నరసింహ, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు బండ శ్రీనివాస్ రెడ్డి, మామిళ్ల అశోక్, గర్దాస్ విక్రమ్, గుండాల రాంబాబు, పున్న వెంకటేశం, ముక్కామల నరేందర్, మామిళ్ళ కుమార్, రాస వెంకటేశ్వర్లు, కంచి నరసింహ , గర్దాస్ కరుణాకర్, బొడ్డుపల్లి రాజు, గోదాస్ ప్రవీణ్, బొలుగుల కృష్ణ, నక్క నరేందర్ ,నల్ల సైదులు, కడారి శివ, లవణం ఉపేందర్, వర్కల రమేష్, గట్టు శేఖర్ ,ఎండి మోసబ్, చెరుకు ఉపేందర్, ఎండి అంజద్, పావిరాల నరసింహ, కళ్లెం స్వామి, గణేష్ ,సాయి, వినయ్, వెంకటేశం, మల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.



# అంకిరెడ్డిగూడెం లోని శివాలయంలో శివ దీక్ష స్వాముల జ్యోతిర్ముడి కార్యక్రమం





**చౌటుప్పల్ వెలుతురు ఫిబ్రవరి 17:**
సోమవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం గ్రామం శ్రీ శ్రీ ఉమా మహేశ్వర దేవస్థానం సన్నిధానం నుండి గురుస్వామి బత్తుల జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో శివ దీక్ష స్వాములు జ్యోతిర్ముడి కట్టుకొని శ్రీశైలం యాత్ర బయలుదేరారు. ఈ కార్యక్రమం లో శివ దీక్ష స్వాములు గురిజ బాలరాజు స్వామి, బర్మ లింగస్వామి స్వామి, గుండు మల్లప్ప స్వామి, చేపూరి వెంకన్న స్వామి, మోడపు మహేష్ స్వామి, గోశెట్టి సాయి స్వామి, గురిజ శివ స్వామి, బీమగోని లాలుప్రసాద్ స్వామి, బత్తుల భరత్ స్వామి,దేవాలయం చైర్మన్ దొడ్ల శెట్టయ్య గౌడ్ గ్రామస్తులు సుర్వి మల్లేష్ గౌడ్,బీమగోని మల్లేష్, పర్నె శ్రీధర్ రెడ్డి, బొమ్మని సాయిరాం,బీమగోని బాలరాజు,గుండు ప్రవీణ్,బీమగోని శేఖర్,అంతటి వెంకటేశం,పందుల మణి,తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి మండల కేంద్రములోని రైతు వేదిక వద్ద ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు

- బంగారు తెలంగాణ నిర్మాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్
- తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారితోనే రాష్ట్రం అభివృద్ధి
- పేద ప్రజల పాలిట దేవుడు కేసీఆర్
- కంకణాల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



**చింతపల్లి వెలుతురు ఫిబ్రవరి 17:**
బంగారు తెలంగాణ నిర్మాత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డిఅన్నారు.
సోమవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసిఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ గారి పిలుపు మేరకు నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆదేశానుసారం చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు వేదిక వద్ద నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదిన వేడుకలో ముఖ్య అతిథిగా ఆయన హాజరై కేకు కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రజల ఆశిషులతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల కోరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసారని ఆయన గుర్తు చేశారు.కేసీఆర్ గారి తోనే రాష్ట్రం అభివృద్ధి జరిగిందని ఆయన తెలిపారు.పేద ప్రజల పాలిట దేవుడు కేసీఆర్ గారని ఆయన అన్నారు.ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయలేదు అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు,పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్య నాయక్,బిఆర్ఎస్ నాయకులు ఉజ్జయిని విద్య సాగర్ రావు, బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్, బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కొప్పుల బాలమణి,బిఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలం,నాదిరి శ్రీశైలం,ఎదుళ్ల గిరిబాబు,దండేటికార్ ప్రసాద్,వంకుడావత్ బాల్ సింగ్ నాయక్,దండేటికార్ మోహన్,చందర్ నాయక్,బొరిగం బాలకృష్ణ,యం.డి ఖాలేద్,నల్ల శంకర్,ఎర్ర వెంకటయ్య,ఉప్పల యాదయ్య,ఆరెకంటి జంగయ్య,జక్కుల వెంకటయ్య,వరికుప్పల కృష్ణ,జర్పుల రాజు,తంగేళ్ల శ్రీనివాస్,సిమర్ల కృష్ణ, శ్రీను యాదవ్, మాచర్ల శ్రీశైలం, పరమేష్, కుర్మేటి వెంకటేష్, ఐతమోని ధన్ రాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేసీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగలు పడుతున్నారు జాగ్రత్త, గ్రామాల్లో సీసీ కెమెరాలు పెట్టించుకోవాలని విజ్ఞప్తి

- ఎస్సై , పి, మల్లయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 17**

తుమ్మల శ్రావణి భర్త చెన్నకేశవులు నివాసం రైల్వే కాలని, ఇంట్లో ఎవరు ఈ సమయంలో తేది 17.02.2025 రాత్రి 02.15 గంటల సమయం లో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి సొమ్ములను దొంగలించారు 3 తులాల బంగారం, మరియు 20 తులాల వెండి దొంగతనం చేసుకొని వెళ్లి పోయినారు. అని పిర్యాదు రాగ కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నానని ఎస్సై ఒక ప్రకటనలో తెలిపినారు. ఇలాంటి దొంగతనాలు మన పట్టణంలో జరగకుండా ఉండేందుకు అందరూ ముందు జాగ్రత్తగా సీసీ కెమెరాలు పెట్టించుకోవాలి. తగు జాగ్రత్తలు తీసుకొని తమ విలువైన నగలు మరియు నగదును కాపాడుకోవడానికి తగు చర్యలు తీసుకోగలరని మనవి.

## ఎంసిసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ భీమనమోని యాదయ్య





**చింతపల్లి వెలుతురు ఫిబ్రవరి 17:**

ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వూరే రాములు (రాష్ట్రపతి) గారి స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ భీమనమోని యాదయ్య గార్లు ప్రారంభించడం జరిగింది. మొదటి బహుమతి 50,000/-, రెండవ బహుమతి 30,000/-, 1.టోర్నమెంట్ లో హ్యాట్రిక్ వికెట్ తీసిన వారికి 1000/- బహుమతి, 2. టోర్నమెంట్ లో హ్యాట్రిక్ సిక్స్ కొట్టిన వారికి 1000/- బహుమతి, 3. గ్రౌండ్ బయట సిక్స్ ను క్యాచ్ పట్టిన ఆడియన్స్ కు 501/-, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ దాత పుల్కరం శేఖర్:- 3333/- బహుమతి ఈ కార్యక్రమంలో ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు గ్రామ ప్రజలు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత భారతి వికసిత బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ఈటెల రాజేందర్



**కోదాడ వెలుతురు ఫిబ్రవరి 17:**

సూర్యాపేట జిల్లా వికసిత భారతి వికసిత బడ్జెట్ సమావేశం కోదాడ లొ జరిగినది, ఈ సమావేశంనకు ముఖ్యఅతిథి గా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పాలొన్నారు, ఈ సమావేశంలొ బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్, గుర్రం చెన్న కేశవ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు రవీందర్ రావు, గోపాల్, రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తీదేడు గ్రామంలో ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు

- సోనగంటి గోవర్ధన చారి తీదేడు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



**చింతపల్లి వెలుతురు ఫిబ్రవరి 17:**



బంగారు తెలంగాణ నిర్మాత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారని తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనా చారి అన్నారు.సోమవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసిఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా తీదేడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేకు కటింగ్ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేసీఆర్ ప్రజల ఆశిషులతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల కోరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసారని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు కేసీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఓ లింగా.. ఓ లింగా..!

- గొల్ల గట్టు జాతరకు కదిలిన భక్తులు..
- రెండో మేడారంగా ప్రసిద్ధికెక్కిన గొల్లగట్టు జాతర..
- భక్తులచే పూజలు అందుకున్న లింగన్న..
- బిసి ఉద్యమ నాయకుడు వట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..
- లింగన్నను దర్శించుకున్న ముగ్గురు మొనగాళ్లు..
- ఆంధ్ర బొబ్బిలి బోడె రామచందర్ యాదవ్..
- బీసీల బాంధవుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.
- చిన్న శ్రీశైలం యాదవ్..
- ఐదు రోజులపాటు కొనసాగనున్న జాతర..





**సూర్యాపేట వెలుతురు ఫిబ్రవరి 17:**

సూర్యాపేట జిల్లాలోని శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర అట్టహాసంగా ప్రారంభమై లింగన్న గట్టుపై దేవర పెట్టే చేరుకోవడంతో దురాజ్ పల్లి జాతర జన సముద్రం అయింది. ఓ లింగా.. ఓ లింగా నామ స్మరణం తో గొల్ల



గట్టు మారుమోగింది. సోమవారం గాంధీనగర్ ముద్దుబిడ్డ బీసీ నాయకుడు వట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో భక్త జనం బేరీలతో ర్యాలీ నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ముఖ్య అతిథులుగా బీసీ నాయకులు ఆంధ్ర బొబ్బిలి బోడె రామచందర్ యాదవ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, చిన్న శ్రీశైలం లకు బీసీల యువజన సంఘాల మహిళలు హారతులు ఇచ్చి యాదవుల సంప్రదాయ నాట్యాలతో స్వాగతం పలికారు. అనంతరం లింగమంతుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతర..

తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర తరువాత రెండో అతిపెద్ద జాతరగా సూర్యాపేట జిల్లా శ్రీ లింగమంతుల స్వామి(గొల్ల గట్టు) జాతర. కేసారం గ్రామం నుండి దేవర పెట్టే గుట్టపై చేరటంతో స్వామి వారి దర్శనం కొరకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. గొల్ల గట్టు జాతర ఈనెల 16 నుండి ప్రారంభమై 20వ తేదీ వరకు ఐదు రోజులపాటు కొనసాగనుంది.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- తెలంగాణ సాధించిన కారణజన్ముడు కేసీఆర్
- స్వర్ణ తెలంగాణ సాధనే లక్ష్యంగా అభివృద్ధి చేసిన కెసిఆర్
- మళ్లీ టిఆర్ఎస్ వైపే ప్రజల చూపులు

**కొల్చారం, వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 17:**






మండల కేంద్రమైన కొల్చారంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో మండల నాయకులు స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి, కెసిఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు. బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాధనకై పుట్టిన కారణజన్ముడు కెసిఆర్ అన్నారు. ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణ సాధించారన్నారు. కెసిఆర్ అధికారంలోకి వచ్చినప్పుడు స్వర్ణ తెలంగాణ సాధన దిశగా పడుకుని వేస్తూ మేనిఫెస్టోలో లేని రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వికలాంగుల పెన్షన్ వంటి ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఇప్పుడు ఎక్కడి అభివృద్ధి అక్కడ కుంటుపడిందన్నారు. మార్పు పేరుతో మన వేలుతో మన కన్నె పొడుచుకున్నచందంగా కాంగ్రెస్ ను నమ్మి మోసపోయామన్నారు. ఇప్పుడు ప్రజలందరూ టిఆర్ఎస్ వైపు, కెసిఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించి అభివృద్ధిని పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మేఘమాల సంతోష్, మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్, జిల్లా నాయకులు అరిగా రమేష్, కరెంటు రాజా గౌడ్, ముత్యం ప్రవీణ్, కొమ్ములు యాద గౌడ్, వేమారెడ్డి, గోదావరి,



నాగూర్ మనోహర్, పాండుర వెంకటేశం, రవితేజ రెడ్డి, నింగోల చెన్నయ్య, వై కృష్ణ, సిహెచ్ కృష్ణ, ఏ అంజయ్య, సోమ నర్సింలు, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## వెలిమెల గ్రామంలో ఘనంగా బీరప్ప స్వామి మరియు మల్లన్న స్వామి జాతర


- ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి : కాట శ్రీనివాస్ గౌడ్

**తెల్లాపూర్ వెలుతురు ఫిబ్రవరి 17:**

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి మరియు శ్రీ కామరతి సమేత బీరప్ప స్వామి వార్ల జాతర మహోత్సవాలు ఘనంగా సాగాయి. ఈ ఉత్సవంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు.

## తెల్లాపూర్ లో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి మరియు బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

**దర్శించుకున్న పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్**



**తెల్లాపూర్ వెలుతురు ఫిబ్రవరి 17:**

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తెల్లాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ కామరతి సమేత బీరప్ప స్వామి మరియు భ్రమరాంబిక మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్స వంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందా రు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలి

- పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 17 :**

నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్.. కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల బిజెపి అభ్యర్థి అంజిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట లో పట్టభద్రుల ఓటర్లను కలిసి కరపత్రం ఇవ్వడంతోపాటు ప్రచారం నిర్వహించారు... బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.. నిరుద్యోగుల తరఫున ప్రశ్నించే గొంతును అంజిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు బొగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు...



సోమవారం రోజున కరీంనగర్ లో ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ గారిని మారయపూర్వకంగా కలసిన బక్క వెంకటేష్ గౌడ్ అధ్యక్షులు బిజెపి మనోహరాబాద్ మండలం, మెదక్ జిల్లా.

మనోహరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 17:

# శ్రీశైలంలో 19 నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలు

- సిఎం చంద్రబాబును ఆహ్వానించిన ఆలయ అధికారులు



**అమరావతి,ఫిబ్రవరి17( వెలుతురు ):**
శ్రీశైలం శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల 19 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి. బ్రహ్మోత్సవాల కోసం దేవాలయ అధికారులు అన్ని ఏర్పాట్ల పూర్తి చేశారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానం అందించారు భ్రమరాంభ మల్లికార్జున స్వామి ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు, పండితులు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సిఎంను కలిసి పత్రిక అందచేసి ఆహ్వానించారు. శ్రీశైలం మహాక్షేత్రంలో ఈనెల 19వ తేదీ నుంచి మార్చి 1 వరకు శివరాత్రి మహోత్సవాలు జరుగుతున్నాయని సీఎంకు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎంకు ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా సీఎంకు ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు.శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర రోడ్లు / భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, ఆలయ ప్రధాన అర్చకులు, పురోహితులు ఆహ్వానించారు. సోమవారం సచివాలయంలో మంత్రిని శ్రీశైలం ఆలయ ఈవో మర్యాదపూర్వంగా కలిసి.. బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం మంత్రికి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ పురోహితులు, వేద పండితులు.. వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మహా శివరాత్రిని పురస్కరించుకుని జరుగుతున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆలయ ఈవోను అడిగి తెలుసుకున్నారు మంత్రి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే భక్తుల సౌకర్యార్థం తీసుకోవాల్సిన భద్రతా చర్యలు.. క్యూలైన్లలో రద్దీ నివారణ వంటి అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై ఆలయ ఈవోకు మంత్రి జనార్ధన్ రెడ్డి పలు సూచనలు చేశారు.

# మంత్రి డోలాతో గ్రామ, సచివాలయ ఉద్యోగుల భేటీ

- రెగ్యులరైజేషన్, ప్రమోషన్లపై చర్చలు
- త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ



**అమరావతి,ఫిబ్రవరి17( వెలుతురు ):**
ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల రెగ్యులరేషన్‌పై ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులను ఇచ్చింది.. ఈ అంశానికి సంబంధించి కసరత్తు కూడా జరుగుతోంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు తమ సమస్యలను మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి దృష్టికి ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘ నేతలు తీసుకు వెళ్లారు.. మంత్రి డోలతో సమావేశమైన ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘ నేతలు.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు.. డిగ్రీ అర్హత ఉన్న ఉద్యోగులు రికార్డ్ అసిస్టెంట్ క్యాడర్‌లో ఉన్నారని.. జూనియర్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ ఇవ్వాలన్నారు.. ఉద్యోగుల అనుభవం అర్హతలు బట్టి ఆయా శాఖల్లో నియమించా లన్నారు.. జాబ్ చార్ట్ తయారు చేయడంపై దృష్టి పెట్టాలన్నారు ఉద్యోగులు.. ఇక, మల్టీ పర్పస్ అసిస్టెంట్లు.. ఆస్పిరేషనల్ అసిస్టెంట్లు అని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను విభజించారని ఏ బాధ్యత అప్పగిస్తారో చెప్పాలన్నారు.. మహిళా పోలీసులు కూడా ఇబ్బందులు పడుతున్నారని.. వారి సమస్యలను కూడా మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు ఉద్యోగులు.. తమ ఉద్యోగాలు.. కొన్ని నాలుగు శాఖలతో సమన్వయం కలిగి ఉన్నాయని.. కనీసం ఒక రోజు సెలవు కావాలంటే నలుగురు అధికారులను కలవాల్సి ఉందన్నారు.. ఇదో పెద్ద సమస్యగా మారిందన్నారు ఉద్యోగులు.. దివ్యాంగులైన ఉద్యోగులను ఫీల్డ్ కు వెళ్లే బాధ్యత తొలగించాలని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు.. అయితే, ఉద్యోగుల సమస్యలు అన్ని వివరంగా విన్నామన్నారు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి.. అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు.. ఈ నివేదిక ఆధారంగా రేషనలైజెషన్ పై నిర్ణయం ఉంటుందన్నారు మంత్రి డోల బాల వీరానీ జనేయ స్వామి. అధికారుల కమిటీ త్వరలోనే అన్ని విషయాలు చర్చించనుంది.. ఆ తర్వాత. రేషనైలేజేషన్ పై స్పష్టత రానుంది.. అసెంబ్లీలో ప్రభుత్వం ఇదే అంశం లో ప్రకటన చేసే అవకాశం ఉంది? గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాలతో రేషనలైజెషన్ పై చర్చలు జరిపాం.. 35 ఉద్యోగ సంఘ నేతలు హాజరు అయ్యారని తెలిపారు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను.. పీఆర్సీ లో జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ లో పెట్టమని కొందరు కోరారు.. శాఖలో మార్పు చెయ్యాలని తెలిపారు.. సాధ్యాసాధ్యాలపై ఆలోచించి ముందుకు వెళ్తాం.. వీలు అయినంత త్వరలో శాఖల కేటాయింపు జరుగుతుంది. ఒక్క ఉద్యోగిని కూడా తొలగించే పరిస్థితి లేదు.. త్వరలో అధికారులు తో కమిటీ ఏర్పాటు చేస్తాం. పని భారం పెరిగే అవకాశం ఉన్న ఉద్యోగుల విషయంలో కూడా స్వేచ్ఛ ఉంటుంది.. శాఖల కేటాయింపు జరుగుతుందని వెల్లడించారు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి..

## ఆర్టీసీ బస్సు ఓవర్ లోడ్ .. ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 17 వెలుతురు:**
ఆర్టీసీ బస్సుగాడి తప్పుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు స్కీంతో ప్రయాణికులు అష్టకష్టాలు పడుతున్నారు. సరిపడా బస్సులు లేక, ఉన్న బస్సుల్లో ఓవర్ లోడ్‌తో ప్రయాణం నరకమవుతున్నది. తాజాగా సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వన్‌పల్లి నుంచి సిరిసిల్లకు వెలుతున్న బస్సులో 110 మంది ప్రయాణికులు ఎక్కడంతో బస్సు మొరాయించింది. ఓవర్‌లోడ్ కారణంగా అల్మాస్‌పూర్‌లోని మల్లికార్జున స్వామి ఆలయం వద్ద నిలిచిపోయింది. డ్రైవర్, కండక్టర్ ఎంత చెప్పినా ఎవరు కూడా బస్సు దిగేందుకు ఒప్పుకోలేదు. దీంతో గమ్యస్థానాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా, పరిమితికి మించి ఎక్కించుకోవడం సరికాదని, ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని ప్రయాణికులు ప్రశ్నించారు. అదనపు బస్సులు నడపాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరారు.

# గాయపడ్డ గీతా కార్మికులకు పరామార్శ



**జమ్మికుంట వెలుతురు ఫిబ్రవరి 17:**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో వీరగొని రాములు గౌడ్ గాజర్ల మల్లయ్య గౌడ్ అనే గీతా కార్మికులు ఇద్దరు వృత్తిరీత్యా తాటిచెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలు కాగా సోమవారం రోజున వారిని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ పరామర్శించారు. అనంతరం వీరస్వామిగౌడ్ మాట్లాడుతు దాదాపు 2 సంవత్సరాలుగా తెలంగాణలో చాలా మంది గాయపడ్డారని కొందరు గాయపడి మంచానికే పరిమితం అయ్యారని కొందరు చనిపోయారని ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే ఎక్సగ్రేషియా విడుదల చేసి ఆదుకోవాలని వీరస్వామి గౌడ్ డిమాండ్ చేశారు.గత ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల అమలు పట్ల అధికారపార్టీకి చిత్తశుద్ధిలేకుండా పోయిందని కాంగ్రెస్



ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా సంక్షేమ పథకాల అమలు పట్ల నిర్లక్ష్యమే చూపుతున్నదని దీంతో ప్రమాదకరమైన వృత్తి అని తెలిసినా బతుకుదెరువు కోసం తాటిచెట్లు ఎక్కి కుటుంబాల్ని పోషించుకుంటున్న వారి జీవనం రోజురోజుకూ ప్రశ్నార్థకమౌతుందని వీరస్వామి గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో గీత కార్మికులకోసం సర్కార్ చేపట్టిన చర్యల్ని ఓసారి పరిశీలిస్తే ఆశ్చర్యంతో పాటు ఆందోళన కూడా కలుగుతుందని ఎందుకంటే వృత్తిలో ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ కిట్లును తప్ప మిగతా ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయలేదని జులై 14న అబ్దుల్లాపూర్‌మెట్‌లోని లష్కర్ గూడాలో గీత కార్మికులతో సభ నిర్వహించిన ముఖ్యమంత్రి కాటమయ్య రక్షణ కవచం విడుదల చేసి అనేక హామీలిచ్చారని మాటలు తప్ప చేతలులేవని గారడి మాటలతో కాలం వెళ్ళదిస్తున్నారని కాటమయ్య రక్షణ కవచాన్ని అందరు గీతా కార్మికులకు తక్షణం అందించి ప్రాణాలు కాపాడాలని వీరస్వామిగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు అయితే ఈ 8 నెలల కాలంలో పదివేల మందికి ఎలా వాడాలో ట్రైనింగ్ ఇప్పించి రక్షణ కవచాన్ని పంపిణీ చేశారు.ఇంకా పదివేల మందికి మంజూరు చేశారు ఇది మంచి విషయమే కానీ ప్రభుత్వ లెక్కల ప్రకారమే సభ్యత్వం కలిగిన వాళ్ల రెండు లక్షల 50 వేల మంది గీతకార్మికులు ఉన్నారు.సభ్యత్వం లేకుండా వృత్తి చేసేవాళ్లు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు.కొన్ని గ్రామాలకు అసలు రక్షణ కవచాలు ఇంతవరకు అందలేదు.వచ్చిన గ్రామాలకు కూడా ఒకటి రెండు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు.మరి మిగతా వాళ్ల పరిస్థితి ఏంటి వారు రక్షణ కవచాల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. అయితే ఈ మధ్య కాలం లోనే పందొమ్మిది మంది గీత కార్మికులు వృత్తిలో భాగంగా ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడి చనిపోయారు.ముందే రక్షణ కవచం ఇచ్చి ఉంటే బతికేవారు కదా కుటుంబాలు కూడా రోడ్డున పడెవి కాదు కదా అలాగే చాలామంది గాయపడ్డారని వీరస్వామిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గీత వృత్తిలో ప్రమాదవశాత్తు చనిపోయినవారికి తీవ్రంగా గాయపడ్డ వారికి నెలరోజులలోపే ఎక్సగ్రేషియా చెల్లిస్తామని పరిహారాన్ని కూడా 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచుతామని హామీ ఇచ్చారని కాని హామి హామీగానే మిగిలిపోయిందని ఎక్సగ్రేషియా మాములుగా దెబ్బలు తలిగిన వారికి 10 వేలు కాకుండా 2 లక్షలు వరకు పెంచి ఇవ్వాలని వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.ఎక్సగ్రేషియా అందక బాధిత కుటుంబాలు కుటుంబ పోషణకు కూలీపనులు చేసుకుంటూ బతుకులీడు స్తున్నారని జులైలో జరిగిన సభలోనే ముఖ్యమంత్రి ఈ డబ్బులు ఇప్పుడే విడుదల చేస్తామని బాహాటంగా చెప్పారని కానీ 8 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు నిధులు విడుదల చేయలేదని గీతకార్మికులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తు0దన్నారు. అలాగే వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి ఇస్తున్న తక్షణ సహాయం చనిపోయిన వారికి దహనసంస్కారాల కోసం రూ.25వేలు గాయాలైనవారికి రూ.15వేలు బడ్జెట్ లేదనే పేరుతో నిలిపేశారని తక్షణమే బడ్జెట్ రిలీజ్ చేసి ఆదుకోవాలని కొత్తగా పథకాలు పెట్టకపోగా ఉన్న సాయాన్ని కూడా అర్థంతరంగా నిలిపివేశరని వీరస్వామి గౌడ్ విమర్శించారు.వెంటనే ఆర్థిక సాయాన్ని పునరుద్ధరించాలని గౌడ గీతా కార్మిక కుటుంబాలు కోరుతున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ మర్రి మల్లేశం గౌడసంఘము మండల ఉపాధ్యక్షులు జక్కే రవిగౌడ్ గ్రామ గౌడ సంఘము అద్యక్షులు కొండ వెంకట్రాజం గౌడ్ మాజీ అద్యక్షులు గండు నరయ్య గౌడ్ బుర్ర కుమార్ గౌడ్ కొండ మొండెయ్య గౌడ్ కొండ అర్జున్ గౌడ్ పెరుగు శ్రీనివాస్ బోయిని నర్సయ్య గ్రామ గీతా కార్మికులు పాల్గొన్నారు.

# భరోసా కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

- మహిళలకు అండగా భరోసా కేంద్రాలు
- తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు, సహాయం అందించాలి
- పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్.

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 17**




లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ, పరిహారం ఇప్పించేవరకూ భరోసా సెంటర్ అండగా నిలుస్తుందని పోలీస్ కమిషనర్ ఎం.



శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి అన్నారు. సిసిసి నస్పూర్ పాత పోలీస్ స్టేషన్ భవనంలో వున్న భరోసా సెంటర్ ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, న్యాయాధికారి, పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే ఎవరి పరిధిలో వారు పనిచేస్తూ సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. లైంగిక దాడులకు గురైనా బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. మంచిర్యాల జోన్ లో ఎక్కడైనా పోక్సో, లైంగికదాడుల కేసులు నమోదు కాగానే బాధితులను నేరుగా భరోసా సెంటరుకు తీసుకొస్తున్నామన్నారు. తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు అందించాలని అధికారుల ను, సిబ్బందిని ఆదేశిస్తున్నామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయపరమైన సూచనలు అందించి, వారికి ఎవరూ లేనప్పుడు భరోసా సెంటర్ లో ఆశ్రయం కల్పించాలన్నారు. వీటితో పాటు ఈ భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి, వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు. అందుబాటులో వున్న లీగల్, మెడికల్, చిన్నారుల కౌన్సెలింగ్ గదులు, స్టేట్మెంట్ రికార్డు సమావేశ గదులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు. స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, మంచిర్యాల షీ టీమ్ ఇంచార్జి ఎస్ఐ హైమ, సిసి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి లు చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వినోద్




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 17**
బెల్లంపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు గడ్డం వినోద్ చేతుల మీదుగా రాష్ట్రఆర్ఎంపి పిఎంపీల ఆత్మగౌరవ వాల్ పోస్టర్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులకు అన్ని రకాలుగా బాసటగా నిలుస్తామని తెలపడం సంతోషకరమైన విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి, పిఎంపి పట్టణ అధ్యక్షుడు పోలు శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేస్తున్న మాపై దాడులు ఆపాలని, ఆర్.ఎం.పి పిఎంపీలకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ ఇవ్వాలని, రాజకీయాలకతీతంగా అందరూ తమ ఆత్మ గౌరవానికి కాపాడుకోవడానికి కలిసికట్టుగా అందరం రావాలని ఇది అందరి సమస్య అని ప్రతి ఒక్కరు ఇందులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల రవి బెల్లంపల్లి నియోజకవర్గం కార్యదర్శి రమణాచారి బెల్లంపల్లి మండల అధ్యక్షులు వడ్లకొండ దశరథం బెల్లంపల్లి టౌన్ పట్టణ అధ్యక్షులు పోలు శ్రీనివాస్ కోశాధికారి గుండా రాజేశం సీనియర్ నాయకులు బ్రహ్మానందం లక్ష్మీనాచారి బొంతల పోషం బాపు, రాజశేఖర్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.




# బాల్కొండ నియోజకవర్గం లో ఎంఎల్ సి ప్రచారం చేసిన నవ జీవన్ రెడ్డి



**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 17:**
ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆర్మూర్ ఎంపీ క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో బాల్కొండ నియోజకవర్గం లోని ఎనిమిది మండల అధ్యక్షులతో దిశా నిర్దేశం చేసిన రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి , బి.యన్.రెడ్డి డివిజన్ కార్పొరేటర్, మొద్దు లచ్చి రెడ్డి లు అలాగే మల్కాజ్గిరి పార్లమెంట్ కో కన్వీనర్ బండారు భాస్కర్ ,ఉమ్మడి కరీంనగర్ – నిజామాబాద్ – అదిలాబాద్ – మెదక్ నియోజకవర్గ బిజెపి బలపరచిన అభ్యర్థి సి.అంజిరెడ్డి (పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి) తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా అభ్యర్థించారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడిగా కృషి చేస్తేనే గెలుపు

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలి
- కూటమి నేతలకు చంద్రబాబు సూచనలు



**అమరావతి,ఫిబ్రవరి17( వెలుతురు ):**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లలో ఉమ్మడిగా నాయకులు పనిచేయాలని సిం చంద్బాబు కూటమి నేతలకు సూచించారు. దీనికి ఎక్కువ సమయం లేదని, మూడు పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రతి ఎన్నికా పరీక్ష లాంటిదేనని కూటమి అభ్యర్థులు గెలిచి తీరాలన్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో చంద్రబాబు ఆదివారం టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా టెలిగ్రాం బాట్‌లో క్యాంపెయినింగ్ వివరాలు నమోదు చేయని వారి పేర్లు చదివి వినిపించారు. వివరాల్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. 'ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు రోజూ పనిచేస్తున్నాం. వ్యవస్థల్ని గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమం ప్రారంభించాం. బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. రూ.ఏడు లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. నైపుణ్యాభివృద్ధికి స్కిల్ సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిల్ని చెల్లిస్తున్నాం. వీటన్నింటినీ ప్రజలకు తెలియజేయండి. సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన దానికంటే ఎక్కువ మెజారిటీ రావాలి' అని చంద్రబాబు అన్నారు.

# ఉమేశ్ హత్యకేసులో ఐదురుగిరి అరెస్ట్

## - డిసిపి కోటిరెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి17( వెలుతురు ):**

మేడ్చల్‌లో ఆదివారం పట్టపగలు జరిగిన ఉమేశ్ హత్య కేసు వివరాలను డీసీపీ కోటిరెడ్డి వివరించారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశామని చెప్పారు. నిందితుల నుంచి 2 కత్తులు, 4 ఫోన్లు, 2 బైక్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. 'హతుడు ఉమేశ్‌పై కామారెడ్డి పీఎస్‌లో 14 కేసులు ఉన్నాయి. మద్యానికి బానిసై కుటుంబసభ్యులను వేధించేవాడు. అతడి తీరుతో విసిగిపోయి సోదరుడు రమేశ్ హత్య చేశాడు. నలుగురితో కలిసి ఈ దారుణానికి పాల్పడ్డాడు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాం' అని డీసీపీ తెలిపారు. మేడ్చల్‌లో జాతీయ రహదారి-44పై పట్టపగలు అందరూ చూస్తుండగానే ఉమేశ్‌ను అతని సొంత తమ్ముడు, చిన్నాన్న కుమారుడు వెంటాడి, వేటాడి కత్తులతో పొడిచి చంపిన ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే.

# అంగన్వాడీల జీతాలు పెంచాల్సిందే

- బడ్జెట్ కేటాయింపులు చేయండి
- అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ డిమాండ్




**విశాఖపట్టణం,ఫిబ్రవరి17( వెలుతురు ):**

అంగన్వాడీల జీతాలు పెంపుదల చేస్తూ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సుబ్బారావమ్మ డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్, ఆయాలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జివిఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ముందుగా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019 సంవత్సరం నుండి అంగన్వాడీలుకి వేతనాలు పెంచలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు అంగన్వాడీ 42 రోజులపాటు సమ్మె చేయటంతో, ప్రభుత్వం దిగివచ్చి తమ యూనియన్ తో ఒప్పందం చేసుకుందన్నారు. ఒప్పందం ప్రకారం 2024 జూలై నెల నుంచి వేతనాలు పెంచాల్సి ఉందని చెప్పారు.అయితే ఆనాటి నుంచి ఈనాటి వరకు ఒప్పందం అమలు కాలేదని, వేతనాలు పెంపు చేయలేదని ఆరోపించారు. ఒప్పందం ప్రకారం వేతనాల పెంచాలన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు గ్రాడ్యుటి అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అది కూడా అమలకు నోచుకోలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్స్ గా మారుస్తూ జిఓ ఇవ్వాలన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనంగా రూ.26 వేలు చెల్లించాలన్నారు. అంగన్వాడీలపై పని ఒత్తిడి, యాప్ ల ఒచ్చిడి తగ్గించాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూ,అంగన్వాడీ హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇవే డిమాండ్ల తో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల వద్ద ఈరోజు అంగన్వాడీలు నిరసన చేపట్టారని తెలిపారు. బ్జడెట్ సమావేశాల సందర్భంగా అంగన్వాడీల జీతాల పెంపుపై స్పష్టమైన ప్రకటన చేయకపోతే, తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి కుమార్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం. వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో ఆందోళనకరంగా జీబీఎస్ కేసులు

- వివిధ జిల్లాల్లో 17 జీబీఎస్ కేసులు నమోదు
- ప్రమాదం లేదంటున్న మంత్రులు





**అమరావతి,ఫిబ్రవరి17( వెలుతురు ):**

ఏపీలో గులియన్-బారీ సింద్రోమ్ జీబీఎస్ కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే ఇద్దరు మృతి చెందగా ఇప్పటికే 59 కేసులు నమోదు అయ్యాయి. ఇంకా కొన్ని చోట్ల కేసులు పెరుగుతున్నాయి. ఆరు జిల్లాల్లో జీబీఎస్ కేసులు నమోదయినట్టు అధికారులు గుర్తించారు. జిబిఎస్ కేసులతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఆస్పత్రుల్లో మందులను అందుబాటులో ఉంచింది. ఎలాంటి ప్రమాదం లేదని మంత్రులు డోలా బాలవీరాంజనేయ స్వామి, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ప్రకటించారు. ఇంట్రా వీనస్ ఇమ్యూనో గ్లోబిన్ ఇంజెక్షన్ చేయించుకోవాలని వైద్యారోగ్యశాఖ సూచిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల వ్యాక్సీన్లను అందుబాటులో ఉంచినట్టు వైద్యారోగ్యశాఖ తెలిపింది. ఎన్టీఆర్ వైద్య సేవకింద ఉచిత చికిత్సను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. జీబీఎస్ బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యారోగ్యశాఖ ప్రకటించింది. ఈ ఇంజెక్షన్లను తీసుకోకుండానే 80 శాతం మంది రికవరీ అయ్యారని వెల్లడించింది. జీబీఎస్ కేసులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.ఈ వ్యాధితో ఏపీలో ఇప్పటివరకూ ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు గుంటూరు జిల్లాను జీబీఎస్ బెంబేలెత్తిస్తోంది. ఈ వ్యాధితో గుంటూరు జీజీహెచ్‌లో కమలమ్మ అనే వృద్ధురాలు ఆదివారం నాడు మృతిచెందింది. కాగా, జీజీహెచ్‌లో కొత్తగా మరో 8 కేసులు నమోదు కావడం తీవ్ర కలకలం రేపుతోంది. వీరిలో ఆశీర్వాదం అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. బాధితుడికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాధితుల్లో ఇద్దరు కోలుకుని ఇంటికి వెళ్లిపోగా.. మరో నలుగురు సాధారణ వార్డుల్లో చికిత్సపొందుతున్నట్లు వైద్యులు తెలిపారు.కాగా, ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అలసందలపల్లి గ్రామానికి చెందిన కమలమ్మ(50) జీబీఎస్ బారినపడ్డారు. ఈనెల 2న రాత్రి తీవ్ర కండరాల నొప్పితో బాధపడుతున్న ఆమెను కుటుంబసభ్యులు గిద్దలూరు ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఈనెల 3న గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు కమలమ్మకు జీబీఎస్ పాజిటివ్‌గా నిర్ధారించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో వృద్ధురాలు ఆదివారం నాడు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఆరేళ్ల బాలుడు సైతం గత వారం ఈ వ్యాధితో మృతిచెందాడు. అయితే వ్యాధి లక్షణాలు ప్రారంభంలో అందరిలో ఒకేలా ఉండడం లేదని వైద్యులు చెబుతున్నారు. ఒక్కొక్కరిలో ఒక్కోలా లక్షణాలు బయటపడుతున్నట్లు వివరిస్తున్నారు. వ్యాధి ముదిరిన తర్వాత ఆస్పత్రికి రావడంతోనే మరణాలు సంభవిస్తున్నట్లు పేర్కొంటున్నారు. కొందరిలో దగ్గు, జ్వరంతోపాటు కాళ్లు పట్టేయడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు. మరికొందరిలో విరేచనాలతో వ్యాధి లక్షణాలు ప్రారంభం అవుతున్నాయని వెల్లడిస్తున్నారు. ఈ వ్యాధి నరాలపై ప్రభావం చూపుతోందని, యాంటీబాడీలతో శరీరాన్ని దెబ్బతీస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. 10 నుంచి 15 రోజుల వ్యవధిలో మె?త్తం నాడీవ్యవస్థ, మెదడుపై ప్రభావం చూపుతోందని అంటున్నారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు. విజయనగరం, విజయవాడ, అనంతపురంలో ఒక్కో కేసు చొప్పున.. కాకినాడలో 4, గుంటూరు, విశాఖలలో 5 చొప్పున జీబీఎస్ కేసులు నమోదు అయ్యాయి. ఈ నరాల సంబంధిత వ్యాధి కేసులు రాష్ట్రంలో ఒక్కసారిగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. లక్ష మందిలో ఒక్కరికి మాత్రమే సోకే అత్యంత అరుదైన వ్యాధిగా జీబీఎస్ సింద్రోమ్ గుర్తించబడింది. రోగనిరోధక శక్తిని జీబీఎస్ సింద్రోమ్ నశింపజేస్తుంది. అతిగా ఇన్ఫెక్షన్లు, వాక్సిన్‌లు, సర్జరీలు, ట్రామా, జన్యుపరంగానూ జీబీఎస్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. కండరాల బలహీనత, తిమ్మిరి, నడవలేకపోవటం, మింగలేకపోవటం, శ్వాస ఆడకపోవటం లాంటివి ఈ జీబీఎస్ వ్యాధి లక్షణాలు. ఇంట్రా వీనస్ ఇమ్యూనో గ్లోబిన్ ఇంజెక్షన్ చేయించుకోవాలని వైద్యారోగ్యశాఖ సూచిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల వ్యాక్సీన్లను అందుబాటులో ఉంచినట్టు వైద్యారోగ్యశాఖ తెలిపింది.

# అప్పల బాధ్యతో నలుగురి ఆత్మహత్య

- కర్ణాటక మైసూరులో ఘటన



**బెంగళూరు,ఫిబ్రవరి17( వెలుతురు ):**


అప్పుల బాధ తట్టుకోలేక ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్య చేసుకున్న ఘటన కర్నాటకలోని మైసూరులో జరిగింది. విశ్వేశ్వరయ్య నగర్‌లో నివసిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. అప్పుల వారి ఒత్తిడి భరించలేకే ఓ కుటుంబం బలవంతంగా ప్రాణాలు తీసుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతులను మైసూర్‌కు చెందిన వ్యాపారి చేతన్ (45), అతని భార్య రూపాలి (43), కుమారుడు కుశాల్ (15), చేతన్ తల్లి ప్రియంవద (65) గా గుర్తించారు. భార్య, కుమారుడు, తల్లికి విషమిచ్చి చంపిన అనంతరం చేతన్ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆత్మహత్యకు ముందు చేతన్ అమెరికాలో ఉన్న అతడి సోదరుడికి కాల్ చేసి, తాము కొంతకాలంగా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని.. అప్పుల వారినుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక కుటుంబంతో సహా ప్రాణాలు తీసుకుంటున్నట్లు చెప్పి ఫోన్ కట్ చేశాడు. అతడి సోదరుడు తిరిగి చాలాసార్లు ఫోన్ చేసినా ఎలాంటి స్పందన లేకపోవడంతో స్థానికంగా ఉన్న బంధువులకు విషయం చెప్పాడు. వెంటనే వారు మైసూర్‌లో చేతన్ కుటుంబం నివసిస్తున్న సంకల్ప్ సెరీన్ అపార్ట్‌మెంట్‌కు చేరుకున్నారు. అయితే అప్పటికే అపార్ట్‌మెంట్‌లోని తమ ఎ÷-లాట్‌లో చేతన్ ఉరివేసుకుని కనిపించగా, అతడి భార్య, కుమారుడు విగతజీవులుగా పడిఉన్నారు. పక్కనే ఉన్న మరో అపార్ట్‌మెంట్‌లోని ఎ÷-లాట్‌లో అతడి తల్లి మృతదేహం కనిపించింది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని స్థానికులను విచారించారు. ఈ కుటుంబం గత పదేళ్లుగా అపార్ట్‌మెంట్‌లో నివసిస్తోందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్లు ఎప్పుడూ కనిపించలేదని వారు తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# తొక్కిసలాట ఘటనతో రైల్వేశాఖ అప్రమత్తం

- రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక హోల్డింగ్ జోన్స్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి17( వెలుతురు ):**

దేశ రాజధానిలోని న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో గత శనివారం జరిగిన తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని తీవ్రంగా కలచివేసింది. కుంభమేళా కోసం ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే ప్రయాణికులు పోటెత్తడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు వద్ద, ప్లాట్‌ఫాంపై గందరగోళంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. స్టేషన్లలో రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక హోల్డింగ్ జోన్స్‌ను ఏర్పాటుచేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా అత్యధిక ట్రాఫిక్ ఉండే 60 రైల్వేస్టేషన్లలో ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు శాశ్వత హోల్డింగ్ ప్రాంతాలను నిర్మించాలని కేంద్రం నిర్ణయించినట్లు సమాచారం. అంతేగాక, రద్దీ నియంత్రణ, విపత్తు నిర్వహణ కోసం కృత్రిమ మేధను వినియోగించనున్నట్లు సదరు కథనాలు వెల్లడించాయి. దీనిపై అవగాహన కల్పించేందుకు స్థానిక అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారట. ఈ హోల్డింగ్ ఏరియాల వద్దకు ప్రయాణికులు వెళ్లేందుకు వీలుగా సెపరేటర్లు, గుర్తులు ఏర్పాటుచేయనున్నట్లు తెలుస్తోంది. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో గత శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనలో 18 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కుంభమేళాకు వెళ్లే వారితో రైల్వేస్టేషన్‌లోని 14, 15వ ఎ÷-లాట్‌ఫాంలు కిక్కిరిసిపోయి ఉన్నాయి. 14వ నంబరు ప్లాట్‌ఫాం పైకి ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రావాల్సిఉంది. అదే సమయంలో ప్రయాగ్‌రాజ్ స్పెషల్ రైలు 12వ నంబరు ప్లాట్‌ఫాంపైకి వస్తోందని రైల్వేస్టేషన్‌లో ప్రకటన వెలువడిందని, దీంతో ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ అదే అనుకొని జనమంతా 12వ




నంబరు ప్లాట్‌ఫాం పైకి వెళ్లాలని ఒక్కసారిగా తోసుకుంటూ వచ్చారు. అదే సమయంలో 14వ నంబరు ఎ÷-లాట్‌ఫాం పైకి భారీగా వస్తున్న జనం జారి వారిపై పడటంతో తొక్కిసలాట జరిగిందని రైల్వే బోర్డు సమాచార విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ ఘటనపై రైల్వేశాఖ ఉన్నతస్థాయి దర్యాప్తు చేపట్టింది.

# ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డు ఎపి సొంతం

- గెలుచుకున్న ఏపీ సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి17( వెలుతురు ):**

మొట్టమొదటి సారిగా ప్రతిష్టాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డును ఏపీ సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ గెలుచుకున్నది. ఈ సంవత్సరం అన్ని రాష్ట్రాలను వెనక్కు నెట్టి స్కోచ్ గోల్డ్ అవార్డును సొంతం చేసుకున్నది. ఏపీ సైనిక్ వెల్ఫేర్ శాఖను ఎపీ సైనిక్ వెల్ఫేర్ అధికారులను అభినందించారు. కేంద్రీయ సైనిక్ బోర్డ్, రాష్ట్ర హోమ్ మంత్రి వంగల పూడి అనిత , హోమ్ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్‌సోమవారం నాడు విజయవాడ సైనిక్ వెల్ఫేర్ రాష్ట్ర డైరెక్టర్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది తో కలిసి స్కోచ్ గోల్డ్ అవార్డు గెలుపు ఆనందాన్ని పంచుకున్న డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డిని పలువురు అభినందించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డు ను గెలుచుకుంది. ఇండియా లో ఏ రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డిపా÷-టం÷-మెంట్ కు దక్కని గౌరవంఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ స్వంతం చేసుకుంది. స్కోచ్ అవార్డు కమిటీ ఆహ్వానం మేరకు ఏపీ సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి శనివారం నాడు న్యూ ఢిల్లీ ఇండియా హాబిటేట్ సెంటర్ లో స్కోచ్ అవార్డు కమిటీ చైర్మన్ సమీర్ కొచ్చర్ ద్వారా ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డును అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖలో మాజీ సైనికులు, యుద్ధ వీరుల వీర మాతలు, వీర నారీలు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం, ఉపాధి, పునరావాసం , ఈ-గవర్నెన్స్, పబ్లిక్ గ్రీవెన్స్ ను త్వరిత గతిన పరిష్కరించడం, ఇన్నోవేటివ్ ఇనిషియేటివ్స్ తదితర అంశాల్లో స్కోచ్ గోల్డ్ అవార్డు జ్యూరీ కమిటీ అవార్డు కోసం పోటీ పడిన అన్ని రాష్ట్రాల సైనిక సంక్షేమ శాఖ ల పనితీరును సునిశిత పరిశీలన చేసి ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డును మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ కు అందించారు. స్కోచ్ గోల్డ్ అవార్డు ను గెలుచుకున్న ఏపీ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి, అధికారులను రాష్ట్ర హోమ్,సైనిక సంక్షేమ శాఖ మంత్రి వంగలపూడి అనిత , కేంద్ర ప్రభుత్వ మాజీ సైనికుల సంక్షేమ శాఖ కార్యదర్శి డా. నితెన్ చంద్ర , కేంద్రీయ సైనిక్ బోర్డ్ సెక్రటరీ బ్రిగేడియర్ డి ఎస్ బసేరా, రాష్ట్ర హోమ్ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్ అభినందించారు. అలాగే, సోమవారం నాడు విజయవాడ మొగల్రాజపురం లో ఉన్న రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది తో కలిసి స్కోచ్ గోల్డ్ అవార్డు గెలుపు ఆనందాన్ని డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి పంచుకుంటూ ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డు ను గెలుచుకోవడం మన రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ కు ఎంతో గర్వకారణం అని , దేశ రక్షణ సేవ చేసిన మాజీ సైనికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం , ఉపాధి, పునరావాసం కోసం ప్రత్యేకంగా ఆంధ్ర ప్రదేశ్ మాజీ సైనికుల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి కార్పస్ ఫండ్ గా రూ 10 కోట్లు ప్రకటించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హెచ్ ఆర్ డీ మినిస్టర్ నారా లోకేష్, హోమ్ మంత్రి వంగలపూడి అనిత , హోమ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కుమార్ విశ్వజీత్ ఎంతో కృషి చేస్తున్నారని వారికి సైనిక సంక్షేమ శాఖ , మాజీ సైనికుల తరపున డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకట్ రెడ్డి కృతజ్ఞతలను తెలిపారు. అలాగే అవార్డు కోసం కృషి చేసిన అధికారులను, సిబ్బందిని డైరెక్టర్ అభినందించారు. అదేవిధంగా , అధికారులు , సిబ్బంది డైరెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి, కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టరేట్ కార్యాలయ సహాయ సంచాలకులు కెప్టెన్ డా. సత్యప్రసాద్, అధికారులు బాలాజీ, భక్తవత్సల రెడ్డి, అనంతపురం ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి మరియు డిప్యూటీ డైరెక్టర్ పి. తిమ్మప్ప, అధికారులు శిఖామణి, భాను ప్రకాష్ , సిబ్బంది పాల్గొన్నారు.

cinema



## రెడ్ చీరలో అదరగొడుతున్న దేత్తడి హారిక..

దేత్తడి హారిక.. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. యూట్యూబ్ స్టార్ గా తెలుగు రాష్ట్రాల్లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. తెలంగాణ యాసలో మాట్లాడుతూ.. యూట్యూబ్ లో అందరికీ ఇచ్చిపడేసే వీడియోలతో నెట్టింట బాగా పాపులర్ దేత్తడి హారిక. సోషల్ మీడియా ద్వారా వచ్చిన క్రేజ్ తో ఈ చిన్నది బిగ్ బాస్ గేమ్ షోలో అవకాశం అందుకుంది. నాగార్జున హోస్ట్ గా చేసిన బిగ్ బాస్ సీజన్ 4లో కంటెస్టెంట్ గా పాల్గొంది. హౌజ్‌లో తనదైన అల్లరి పనులతో టాప్ 5లో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. తాజాగా తన ఇంస్టాగ్రామ్ అకౌంటులో కొన్ని ఫొటోస్ షేర్ చేసింది ఈ భామ. 9 సెప్టెంబర్ 1997న తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది అందాల తార అలేఖ్య హారిక. ఈ బ్యూటీకి వంశీ కార్తీక్ అనే ఒక సోదరుడు కూడా ఉన్నాడు. సోషల్ మీడియాలో ఈ చిన్నదాన్ని ఫాలో అయ్యేవారి సంఖ్య ఎక్కువే.. హైదరాబాద్ లోని ఓ పాఠశాలలో స్కూలింగ్ విద్య పూర్తిచేసింది. మెహదీపట్నంలో ఉన్నసెయింట్ ఆన్స్ కళాశాల నుంచి బ్యాచలర్ అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ నుంచి డిగ్రీ పట్టా పొందింది ఈ వయ్యారి భామ. అలేఖ్యకు చిన్నప్పటి నుంచి డ్యాన్స్‌పై మక్కువ ఎక్కువ. చిన్నప్పటి నుంచి కొరియోగ్రాఫర్ కావాలని కోరిక. 2015లో ఆమె హైదరాబాద్‌లోని అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఎగ్జిక్యూటివ్‌గా చేరారు. అలేఖ్య దాదాపు మూడు సంవత్సరాలు అక్కడ పని చేసింది. ఆతర్వాత సోషల్ మీడియాలో పాపులర్ అయ్యింది. కొన్ని సినిమాల్లోనూ నటించింది. అలాగే ప్రైవేట్ ఆల్బమ్స్ లోనూ నటించింది దేత్తడి హారిక.

## ఆ రోజు కోసం ఎదురుచూస్తున్నా : సాయిపల్లవి



ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని కోరికను బయటపెట్టేసింది సహజనటి సాయిపల్లవి. ఆమెకు జాతీయ అవార్డు అందుకోవాలని ఎంతో ఆశగా ఉందట. దానికి బలమైన కారణం కూడా ఉందట. ఆ విషయం గురించి ఆమె మాట్లాడుతూ 'పెళ్లప్పుడు కట్టుకోమని మా మామ్మ నాకు ఓ చీర ఇచ్చింది. అప్పుడు నాకు 21ఏళ్లు. అప్పటికింకా నేను సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వలేదు. అసలు ఆ ఆలోచనే లేదు. పెళ్లి చేసుకునేటప్పుడు కట్టుకుందామని ఆ చీర దాచుకున్నాను. కొన్నేళ్లకు అనుకోకుండా 'ప్రేమమ్'తో నటిని అయ్యాను. 'ఫిదా'తో మంచి పేరొచ్చింది. ఏదో ఒక రోజు తప్పకుండా ఒక ప్రతిష్టాత్మక అవార్డు కూడా అందుకుంటాననే నమ్మకం వచ్చింది. అందుకే.. జాతీయ అవార్డు అనేది నిజంగా నాకొస్తే.. అప్పుడు మా మామ్మ ఇచ్చిన చీర కట్టుకొని ఆ అవార్డు అందుకోవాలి అని నిశ్చయించుకున్నా. నిజంగా అవార్డు వచ్చినా, రాకపోయినా.. ఆ చీర ధరించే వరకూ ఆ ఒత్తిడి మాత్రం నన్ను వదలదు.' అంటూ చెప్పుకొచ్చింది సాయిపల్లవి. నిజానిక్కూడా ఈ దఫా సాయిపల్లవికి నేషనల్ అవార్డు పక్కా అని పలువురి అభిప్రాయం. 'అమరన్'లోని ఆమె నటనకు తప్పకుండా అవార్డు వస్తుందని చాలామంది నమ్ముతున్నారు. అదే జరిగితే సాయిపల్లవి ఒత్తిడీ తీరుతుంది. అభిమానుల ఆకాంక్షా నెరవేరుతుంది.

## ఆర్‌సీ16ని నెక్ట్‌లెవల్‌కు తీసుకెళ్తున్న బుచ్చిబాబు

అగ్ర హీరో రామ్‌చరణ్‌కి ఇమిడియట్‌గా హిట్ కావాలి. దర్శకుడు బుచ్చిబాబు సాన ద్వితీయ విఘ్నాన్ని అధిగమించాలి. అందుకే వారిద్దరికీ 'ఆర్‌సి 16'(వర్కింగ్ టైటిల్) కీలకం. ప్రీప్రొడక్షన్ నుంచే ఈ సినిమాపై బుచ్చిబాబు ప్రత్యేక శ్రద్ధ కనబరచడానికి కారణం అదే. క్రీడా నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. తాజాగా ఈ సినిమా కథకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. ఈ సినిమాలో ఓ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉంటుందట. ఈ ఎపిసోడ్ సినిమాలో కీ రోల్ పోషిస్తుందని టాక్. అందుకే ఈ ఎపిసోడ్‌ని ఎమోషనల్‌గా ప్లాన్ చేశాడట బుచ్చిబాబు. రీసెంట్‌గా విడుదలైన రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్'లోనూ ఓ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉన్న విషయం తెలిసిందే. ఆ ఎపిసోడ్‌పై ఆడియన్స్‌లో మిశ్రమ స్పందన వచ్చింది. కానీ 'ఆర్‌సి 16' ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ని మాత్రం నెక్ట్స్ లెవల్‌లో ప్లాన్ చేశారట బుచ్చిబాబు. నెక్ట్స్ షెడ్యూల్‌లో ఈ బిగ్ ఎపిసోడ్‌ని చిత్రీకరిస్తారని సమాచారం. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, మైత్రీమూవీమేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.



## రెండో సినిమా పాన్ ఇండియా హీరోతో దూసుకెళ్తున్న ప్రీతి ముకుందన్

టాలీవుడ్ ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. అలా టాలీవుడ్‌కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్ ను ప్రారంభించింది. ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫొటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.

## ఆ హీరో తెగ ఇబ్బంది పెట్టేవాడు - శ్వేతబసు

మొదటి సినిమాతోనే కుర్రకారును హృదయాల్లో ప్రత్యేక క్రేజ్ తెచ్చుకుంది. కొన్నేళ్లుగా ఆమె తెలుగు సినిమాకు దూరంగా ఉంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్ గురించి మాట్లాడారు. ఒక తెలుగు సినిమా సెట్‌లో దారుణంగా అవమానించారని అన్నారు. ఆ సెట్‌లో ప్రతిఒక్కరూ శరీరాకృతి విషయంలో ఎంతగానె ఎగతాళి చేశారని చెప్పారు. ఆ మాటలు ఎంతగానో బాధించాయని ఆవేదన వ్యక్తం చేశారు. "నటిగా నేను సంతృప్తిగానే ఉన్నా. నాకు నచ్చిన సినిమాలు చేశాను. ప్రస్తుతం టెలివిజన్ ఇండస్ట్రీలో రాణిస్తున్నాను. కెరీర్ పరంగా ఇబ్బందిపడిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా ఒక తెలుగు సినిమా సెట్‌లో చాలా ఇబ్బందిపడ్డా. హీరోతో పోలిస్తే నేను ఎత్తు తక్కువగా ఉన్నానని సెట్‌లో ఉన్న ప్రతిఒక్కరూ నన్ను ఎగతాళి చ్టేసవారు. హీరో ఆరడుగులు ఉంటే ఈవిడేమో 5 అడుగులు ఉందని కామెంట్ చేసేవారు. ఇక, హీరోతో వచ్చిన సమస్య మరో స్థాయిలో ఉండేది. అతను ప్రతి సన్నివేశాన్ని మార్చేస్తుండేవాడు. గందరగోళానికి గురి చేసేవాడు. రీటేక్స్ ఎక్కువగా తీసుకునేవాడు. నిజం చెప్పాలంటే నాక్కూడా తెలుగు సరిగ్గా రాదు. కానీ, నేను ఏదో ఒకరకంగా డైలాగ్స్ నేర్చుకొని షూట్‌లో నడిపించేదాన్ని. అతను మాత్రం అలా కాదు. మాతృభాష తెలుగే అయినప్పటికీ అతనికి భాషపై పట్టు లేదు కానీ, నన్ను మాత్రం నా కంట్రోల్‌లో లేని నా ఎత్తు గురించి కామెంట్ చేసేవాడు. ఎత్తు అనేది వారసత్వంగా వస్తుంది కదా. దానికి నేనేం చేసేది. నాకు తెలిసి నేను అంత బాధపడిన సెట్ ఏదైనా ఉందంటే అదే" అని శ్వేతా బసు అన్నారు. 11 ఏళ్ల వయసులోనే నటిగా కెరీర్ ప్రారంభించింది శ్వేతా బసు ప్రసాద్. 'మక్డీ' అనే సినిమా ఆమె నటించిన తొలి చిత్రం. 2008లో తెరకెక్కిన 'కొత్తబంగారు లోకం'తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా విజయం తర్వాత 'రైడ్', 'కాస్కో', 'కళవర్ కింగ్', 'ప్రియుడు', 'జీనియస్' వంటి చిత్రాల్లో యాక్ట్ చేశారు. 2018లో విడుదలైన 'విజేత' తర్వాత ఆమె తెలుగు సినిమాల్లో యాక్ట్ చేయలేదు. ప్రస్తుతం వెబ్‌సిరీస్‌లు, సీరియళ్లు చేస్తూ బిజీగా ఉంది. అప్పుడప్పుడు దర్శకత్వ శాఖలోనూ పని చేస్తుంటుంది.





## మరో ఘనతను దక్కించుకున్న అలియాభట్

బాలీవుడ్ క్యూట్ బ్యూటీ అలియాభట్‌కు మరో ఘనత సాధించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిభావంతమైన హీరోయిన్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ హైప్ ఆడిటర్ తాజాగా విడుదల చేసిన నివేదికలో అలియా సెకెండ్ ప్లేస్ సొంతం చేసుకుంది. జెన్నిఫర్ లోపెజ్ వంటి అంతర్జాతీయ నాయికలను వెనక్కినెట్టి అలియా టాప్‌లో ఉండడం ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సందర్భంగా అభిమానులు ఆమెను విష్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో అలియాకు ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే! ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెను 8 కోట్ల మందికి పైగా ఫాలో అవుతున్నారు. ఎప్పుడూ తన సినిమా, వ్యక్తిగత విశేషాలను అలియా ఫ్యాన్స్‌తో పంచుకుంటుంటారు. ఫొటోషూట్‌లతో ఆకట్టుకుంటారు. గతేడాది కూడా టైమ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన '100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఆఫ్ 2024' జాబితాలోనూ చోటు దక్కించుకుంది అలియా. గత ఏడాది ఆమె 'జిగ్రా'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ చిత్రం మిశ్రమ ఫలితాలకు పరిమితమైంది. తాజాగా అలియాకు సంబంధించిన వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రభాస్, హనురాఘవపూడి కాంబినేషన్‌లో రానున్న ఫౌజీ సినిమాలో అలియా యువరాణి పాత్రలో కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. నాగ్ అశ్విన్ సినిమాలోనూ ఆమె నటించనున్నట్లు వారలు వస్తున్నాయి. ఈ వార్తలో ఎంత వరకు నిజం ఉంది అనేది అధికారిక ప్రకటన వస్తే తప్ప తెలియదు.

# పోలీసులకు లిఖితపూర్వక వివరణ ఇచ్చిన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి17( వెలుతురు ):

ఫామ్‌హౌస్‌కు సంబంధించి వివరాలు ఇవ్వాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. దీంతో న్యాయవాదితో కలిసి వచ్చిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మొయినాబాద్ పోలీసులకు సోమవారం లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. కోడి పందాలు ఆడించిన ఫామ్ హౌస్ తనదేనని 2023 వర్రా రమేష్ కుమార్ రెడ్డికి లీజ్‌కు ఇచ్చినట్లు పోచంపల్లి పేర్కొన్నారు. రమేష్ కుమార్‌తో పాటు మరొకరి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు వెల్లడించారు. లీజ్ పత్రాలను కూడా పోలీసులకు అందజేశారు పోచంపల్లి. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. కోడి పందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వివరణ ఇచ్చారు. కాగా.. భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తి అదే ఫామ్‌హౌస్‌లో రెండు మూడు సార్లు పెద్దఎత్తున కోడిపందాలు, క్యాసినోలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇటీవల మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో మరోసారి కోడిపందాలు నిర్వహించాడు గబ్బర్ సింగ్. సంక్రాంతి పండగ తర్వాత మిగిలిన కోళ్లను ఫామ్‌హౌస్‌కు తీసుకువచ్చి కోడిపందేలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇందులో చాలామంది బిజినెస్‌మెన్స్, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కోడిపందాలకు హాజరయ్యారు. దీనిపై పక్కా సమాచారంతో ఎస్వోటీ పోలీసులు ఫామ్‌హౌస్‌పై దాడులు చేశారు. అయితే అప్పటికే పలువురు తప్పించుకోగా.. కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోళ్ల పందాలు నిర్వహిస్తున్న భూపతి రాజు శివకుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దాడిలో మొత్తం 64 మందిని అరెస్టు చేశారు. పందాలకు వినియోగిస్తున్న రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. ఈ వ్యవహారంపై మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో గేమింగ్ చట్టం, జంతువులపై క్రూరత్వం నిరోధక చట్టం కింద కేసు నమోదు అయ్యాయి. అయితే ఈ ఫామ్‌హౌస్ యజమానిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ ఉండటంతో ఆయనకు నోటీసులు నోలీసులు ఇవ్వగా, పోచంపల్లి శ్రీనివాస్ ఈ మేరకు వివరణ ఇచ్చారు.

# కేసీఆర్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదినోత్సవ శుభాకాంక్షలు

- కేసీఆర్ అంటే ఉద్వేగం.. ఉద్రేకం.. తెలంగాణ స్వాభిమానమని ట్వీట్



హైదరాబాద్,ఫిబ్రవరి17( వెలుతురు ):

తెలంగాణ ప్రధాత, స్వరాష్ట్ర విధాత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 71వ పుట్టినరోజు సందర్భంగా సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు శు భాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ అంటే తెలంగాణ ఉద్వేగం, ఉద్రేకం, తెలంగాణ స్వాభిమానం, జై తెలంగాణ యుద్ధ నినాదం, తెలంగాణ సమున్నత అస్తిత్వం అన్నారు. తెలంగాణ ప్రజా ఉద్యమ పటుత్వం, తెలంగాణ ఆవేశాల అగ్నితత్వం, తెలంగాణ అనురాగాల అమృతత్వం, తెలంగాణ ప్రజాగళం, తెలంగాణ ఆత్మగౌరవ రణం, తెలంగాణ నూతన రాష్ట్ర ఆవిష్కరణం, తెలంగాణ రాష్ట్ర అభ్యుదయం, తెలంగాణ జనం గుండెల్లో నిత్య సూర్యోదయం.. కేసీఆర్ అని చెప్పారు. నాకు రాజకీయ చైతన్యాన్ని నేర్పించి, నాలో ప్రజా సేవా సంస్కారాన్ని రంగరించి, నన్ను ఉద్యమ కార్యాచరణలో నడిపించి.. నాలోని నాయకత్వ గుణాన్ని ప్రేరేపించి, నాకు పరిపాలనా సామర్థ్యాన్ని కల్పించి, నన్ను చరితార్థుణ్ణి చేశారని తెలిపారు. మీరు శత వసంతాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు మరో గుడ్‌న్యూస్

- తెలంగాణ టు బెంగళూరు వెళ్లే ప్రయాణికులకు 10శాతం రాయితీ

హైదరాబాద్,ఫిబ్రవరి17( వెలుతురు ):




తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు కాంగ్రెస్ ప్రభుత్వం మరోగుడ్‌న్యూస్ చెప్పింది. ఇప్పటికే తెలంగాణలో మహాలక్ష్మీ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ కార్డ్ ఉన్న ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. ప్రయాణ ఛార్జీలో ఏకంగా 10 శాతం రాయితీని ప్రకటించింది. అయితే ఇది అన్ని రూట్లలో కాదు. తెలంగాణ నుంచి బెంగళూరుకు ప్రయాణించే వారికి టిక్కెట్ ధరలో పది శాతం రాయితీ కల్పిస్తున్న ప్రకటించింది. బెంగళూరు రూట్‌లో నడిచే అన్ని సర్వీసుల్లోనూ రానుపోనూ ఈ రాయితీ వర్తించనుంది. ఈ రాయితీ వల్ల ఒక్కొక్కరికి రూ.100 నుంచి రూ.160 వరకూ ఆదా అవుతుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ రూట్ లో టికెట్ల ముందస్తు రిజర్వేషన్ కోసం వెబ్ సైట్‌ని సంప్రదించాల్సింది సూచించారు. అయితే తెలంగాణ నుంచి చాలా మంది బెంగళూరు సిటీకి వెళ్తుంటారు. వ్యాపార పనులపై, అలాగే ఉద్యోగ రిత్యా అక్కడ పనిచేసే వారు కూడా తరచూ బెంగళూరుకు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఇలాంటి వారికి ఇప్పుడు టీజీఎస్ ఆర్టీస్ ప్రకటించిన ఈ రాయితీ ఎంతో మేలు కూరుతుంది.

# కుటుంబ కలహాలతో నిండుప్రాణం బలి

- భార్య, పిల్లలను చూడటానికి వెళ్తే... నిప్పటించిన అత్తారింటివారు
- చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



కొత్తగూడెం,ఫిబ్రవరి17( వెలుతురు):

కుటుంబ కలహాలు నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. దంపతుల మధ్య కలహాలు రావడంతో భార్య అలిగి పుట్టింటికి వెళ్లింది. తర్వాత భర్త.. అత్తగారింటికి వెళ్లి భార్య పిల్లలను చూద్దామనుకుంటే.. అత్తింటి వారు అతడిని అడ్డుకున్నారు. అంతేనా.. ఇంటి అల్లుడన్న విషయం మరచి అతడిపై అత్తామామ, బామ్మర్దులు ఏకంగా పెట్రోల్ పోసి నిప్పంటించి, ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. ఒళ్లంతా మంటలు రేగడంతో అతడు సమీపంలోని నీటి తొట్టిలో పడిపోయాడు. ఇరుగు పొరుగు గమనించి ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఈ దారుణ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం రామచంద్రునిపేటకు చెందిన ఎజ్జు వెంకటేశ్వర్లు, అనురాధ దంపతుల కుమార్తె కావ్య. ఆమెను మూడేండ్ల క్రితం పాల్వంచ మండలం దంతలబోరు గ్రామానికి చెందిన బల్లెం గౌతమ్ (24) ప్రేమ వివాహం చేసుకున్నాడు. గౌతమ్ ఎలక్ట్రిషన్ పనిచేస్తూ సుజాతనగర్‌లో నివాసం కాపురం పెట్టి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వారికి ఇద్దరు ఆడ పిల్లలు. అయితే 5 నెలల క్రితం భార్యాభర్తలు గొడవ పడటంతో కావ్య అలిగి పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో ఫిబ్రవరి 2న రాత్రి భార్యా పిల్లలను చూసేందుకు గౌతమ్ అత్తింటికి వెళ్లాడు. అయితే అల్లుడు గౌతమ్‌ను అత్త మామ, బామ్మర్దులు ఇంట్లోనికి అనుమతించలేదు. దీంతో వారి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారు గౌతమ్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించి ఇంట్లోకెళ్లి తలుపులు వేసుకున్నారు. మంటలకు తాళలేక గౌతమ్ కేకలు వేస్తూ పక్కనే ఉన్న నీటితొట్టిలో పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని అతడిని ఇరుగు పొరుగు ఖమ్మం హాస్పిటల్‌కి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు అక్కడ నుంచి వరంగల్ ఎంజీఎంకి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ గౌతమ్ మృతి చెందాడు. మృతుడి తండ్రి బల్లెం వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఖమ్మం స్టేషన్‌లో చురుకుగా పునరుద్ధరణ పనులు

- ఖమ్మం మీదుగా పలు రైళ్ల రద్దు

ఖమ్మం,ఫిబ్రవరి17( వెలుతురు ):

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కాజీపేట-విజయవాడమధ్య మూడో రైల్వే లైన్ పనులు చకచక కొనసాగుతున్నాయి. రైల్వే అమృత్ పథకం కింద ఈ పనులు చేపట్టారు. ఖమ్మం మీదుగా హైదరాబాద్, వరంగల్, విజయవాడ పరిధిలో పలు రైళ్లను రద్దు చేసి మరీ వేగంగా పనులు చేస్తున్నారు. ప్రస్తుతం ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలో ఇంటర్‌లాకింగ్ పనులు జరుగుతున్నాయి. దీని కోసం ఖమ్మం రైల్వే స్టేషన్‌లో రెండో ప్లాట్ ఫామ్‌ను కొంత మేర కూల్చివేశారు. కొండపల్లి నుంచి కాజీపేట వరకు పలు స్టేషన్లలో ఇప్పటికే లైన్ నిర్మాణం పూర్తయింది. మిగిలిన చోట్ల పనులు స్పీడప్ చేసి జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొండపల్లి - మధిర మధ్య మూడో లైన్ నిర్మాణం పనులు పూర్తికాగా ఇటీవల ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. మధిర నుంచి మోటమర్రి వరకు మూడో లైన్‌ను మార్చి వరకు, మోటమర్రి నుంచి పందిళ్లపల్లి స్టేషన్? వరకు ఏప్రిల్ లోపు పనులు పూర్తి చేయాలని ఎ÷-లాన్?చేస్తున్నారు. ఈ పనుల కారణంగా పలు రైళు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇదంతా పూర్తయ్యాక ఖమ్మం నుంచి డోర్నకల్ వరకు, ఆ తర్వాత మహబూబాబాద్‌వరకు పనులు చేయనున్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కాజీపేట-విజయవాడ మధ్య మూడో రైల్వే లైన్‌పనుల కారణంగా ఖమ్మం మీదుగా విజయవాడ, వరంగల్ వైపు వెళ్లే పలు రైళ్లను ఫిబ్రవరి




10 నుంచి 20వ తేదీ వరకు రద్దు చేశారు. మరికొన్ని రైళ్లను దారి మళ్లించారు. అయితే రద్దయిన రైళ్లలో కొన్నింటిని నిర్ణీత తేదీల్లో నడిపించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.భద్రాచలం -విజయవాడ, డోర్నకల్- విజయవాడ ప్యాసింజర్లు, గోల్కొండ, శాతవాహన, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈనెల 10 నుంచి పది రోజుల వరకు రద్దు చేశారు. ఖమ్మం మీదుగా నడిచే 107 రైళ్లలో 30 రైళ్లను పూర్తిగా రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని అధికారులు సూచించారు.

# ఢిల్లీ బీజేఎల్పీ సమావేశం 19కి వాయిదా

- సిఎం ఎంపికలో బిజెపి మల్లగుల్లాలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి17( వెలుతురు ):

ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశం వాయిదా పడింది. సోమవారం జరగాల్సిన బీజేఎల్పీ సమావేశాన్ని అధిష్ఠానం ఫిబ్రవరి 19 వతేదీ మంగళవారానికి వాయిదా వేసింది. దీంతో తదుపరి సిఎం ఎవరన్న విషయం మరింత ఆలస్యం కానుంది. 8ననే ఫలితాలు వచ్చినా సిఎం అభ్యర్థిని ఎంపికచేయడంలో బిజెపి మల్లగుల్లాలు పడుతోంది. సోమవారం ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ఎవరనే విషయానికి తెరపడుతుందని అంతా భావించారు. కాగా, ఢిల్లీ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. దీంతో నూతన సీఎంపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ మరో రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఫిబ్రవరి 19న జరిగే సమావేశంలో బీజేఎల్పీ నేతను ఎన్నుకోనున్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. అలాగే కమలం పార్టీ ఎంపీలు సైతం హాజరుకానున్నారు. బీజేఎల్పీ నేత ఎన్నిక తర్వాత ఎమ్మెల్యేలు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలవనున్నారు. ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కోర్డినేటర్లుగా వినోద్ తావ్డే, తరుణ్ చుగ్‌లను బీజేపీ అధిష్ఠానం నియమించింది. మరోవైపు ఫిబ్రవరి 20న ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి తేదీ సైతం ఖరారు చేసింది. కాగా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేసులో పర్వేష్ వర్మ(న్యూ ఢిల్లీ), రేఖా గుప్తా (షాలిమార్ బాగ్), విజేందర్ గుప్తా (రోహిణి), సతీష్ ఉపాధ్యాయ్ (మాల్వియా నగర్), ఆశిష్ సూద్ (జనక్‌పురి), పవన్ శర్మ (ఉత్తమ్ నగర్), అజయ్ మహావార్ (ఘోండా) ఉన్నారు. ఏడాది ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగరవేసిన సంగతి తెలిసిందే. దాదాపు 27 ఏళ్ల తర్వాత కమలం పార్టీ అక్కడ అధికారంలోకి రానుంది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ కైవలం చేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు పలువురు కీలక నేతలు ఓటమి పాలయ్యారు. కాగా, ప్రస్తుతం ఢిల్లీ సీఎం ఎవరనే విషయం ఉత్కంఠ కొనసాగుతోంది

# వీరాంజనేయ స్వామి ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు



హైదరాబాద్,ఫిబ్రవరి17( వెలుతురు ):

బీఆర్ఎస్ పార్టీ అధినేత పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. పలు ప్రాంతాల్లో వేదికలు ఏర్పాటు చేసి కేకులు కట్ చేస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత కూడా తన తండ్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని నందినగర్‌లోగల వారి నివాసం సమీపంలో ఉన్న వీరాంజనేయ స్వామి ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఉదయం స్థానిక బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆలయానికి వెళ్లిన కవిత.. తన తండ్రి ఆయురారోగ్యం కోసం ప్రత్యేక పూజ నిర్వహించారు.

# కెంటకీ వరదల్లో 8కి చేరిన మృతుల సంఖ్య

- జార్జియా, ఫ్లోరిడాలకు టోర్నడో హెచ్చరికలు జారీ



న్యూయార్క్,ఫిబ్రవరి17( వెలుతురు ):

అమెరికాలోని కెంటకీలో వచ్చిన మెరుపు వరదల్లో మృతుల సంఖ్య పెరిగి 8కి చేరింది. అక్కడి ఒబియాన్ నదికి సంరక్షణగా నిర్మించిన కట్ట తెగిపోవడంతో ఒక్కసారిగా సమీప ప్రాంతాలు జలమయం అయ్యాయని ఒబియాన్ కౌంటీ మేయర్ వెల్లడించారు. ఆ ప్రాంతంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. దీంతోపాటు ఆ ప్రాంతంలో విపత్తు సంభవించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దీంతోపాటు ఫెడరల్ సహాయాన్ని కూడా ఆయన కేటాయించారు. జార్జియా, ఫ్లోరిడాలకు టోర్నడో హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం వచ్చిన వరద నుంచి వందల మందిని రక్షించినట్లు రాష్ట్ర గవర్నర్ ఆండీ బెషీర్ వెల్లడించారు. ఈ సంఖ్య 1,000 వరకు ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో చాలాచోట్ల రోడ్లు మునిగిపోయాయి. కెంటకీలోని రివర్ మెడికల్ సెంటర్ ప్రాంతానికి కూడా వరద నీరు చొచ్చుకు రావడంతో చాలామంది పేషెంట్లను ఇతర ప్రాంతాలకు తరలించారు. 39,000 ఇళ్లల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. బలమైన గాలులు వీస్తుండటంతో మరిన్ని ప్రాంతాల్లో కరెంటు నిలిచిపోవచ్చని భావిస్తున్నారు. ఇక అమెరికా ఉత్తర ప్రాంతంలో ప్రాణాలు తోడేసేంత చలి ఉంది. జార్జియా, ఫ్లోరిడాలకు టోర్నడో హెచ్చరికలు జారీ అయ్యాయి. అట్లాంటాలో చెట్టు విరిగి ఇంటిపై పడటంతో ఒక వ్యక్తి మరణించారు. ఆర్కిటిక్ నుంచి వీస్తున్న చలిగాలుల కారణంగా నార్త్, సౌత్ డకోటా, మిన్నెసోటలోని కొన్నిచోట్ల -45.6 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు ఉష్ణోగ్రత పడిపోయింది.

# రాజకీయ కక్షతోనే కేసులు బనాయించారు

- బెయిల్ పిటిషన్ దాఖలుచేసిన వంశీ

విజయవాడ,ఫిబ్రవరి17( వెలుతురు ):

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తరపున ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్‌తో పాటుగా వంశీ మెడికల్ రిపోర్టులతో మరో పిటిషన్ కూడా ఇచ్చారు. ఆరోగ్య పరిస్థితుల రీత్యా ప్రత్యేక వైద్య వసతులు, ఇంటి నుంచే ఆహారం అందించే సదుపాయం కల్పించాలని కోరారు. మరోవైపు.. ఇప్పటికే వంశీని కస్టడీకి కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తన బెయిల్ పిటిషన్‌లో వంశీ కీలక అంశాలను వెల్లడించారు. బెయిల్ పిటిషన్‌లో భాగంగా వంశీ..'తనపై రాజకీయ, వ్యక్తిగత కక్షతో కేసులు నమోదు చేశారు. సత్య వర్ధన్‌ను తాను కిడ్నాప్ చేశాననేది అక్రమంగా పెట్టిన కేసు. తన తల్లితో కలిసి ఆటోలో కోర్టుకి వచ్చినట్టు సత్య వర్ధన్ కోర్టుకు తెలిపాడు. గతంలో కోర్టుకు హాజరు కావాలని పలుమార్లు నోటీసులు కోర్టు ఇస్తే సత్య వర్ధన్ వచ్చారు. కేసుతో తనకు సంబంధం లేదని తనను ఎవరూ తిట్టలేదని పోలీసులకు కూడా గతంలోనే సత్య వర్ధన్ స్టేట్ మెంట్ ఇచ్చారు. అదే విషయాన్ని మళ్లీ కోర్టుకు సత్య వర్ధన్ తెలిపారు తప్ప నా ప్రమేయం లేదు' అని తెలిపారు. ఇక, మెడికల్ గ్రౌండ్స్‌లో బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. తనకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని మరో పిటిషన్ దాఖలు చేశారు. వెన్నుపూస నొప్పి కారణంగా జైలులో తనకు బెడ్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించాలని, ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇప్పటికే జైలు అధికారులతో తనకు వెన్నుపూస నొప్పి ఉందని మంచం కావాలని జైలు అధికారులను కోరారు. జైలు అధికారులు కోర్టులో పిటిషన్ వేసుకోవాలని సూచించడంతో వంశీ పిటిషన్ దాఖలు చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com